


# విజయభాను





విశాఖపట్నం, శనివారం 07-08-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 281 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## సీఎం వైఎస్ జగన్‌ను కలిసిన పీవీ సింధు

### ఒలింపిక్స్‌లో కాంస్యం సాధించిన సింధును అభినందించిన సీఎం



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఒలింపిక్స్ కాంస్య పతక విజేత పీవీ సింధు శుక్రవారం కలిశారు. ఒలింపిక్స్‌లో కాంస్యం సాధించిన సింధును సీఎం అభినందించారు. ఈ సందర్భంగా ఆమెను సీఎం వైఎస్ జగన్ సత్కరించారు. మీ ఆశీర్వాదంతో కాంస్యం సాధించానని సీఎం జగన్‌తో సింధు అన్నారు. దేవుడి దయతో మంచి ప్రతిభ చూపారని సీఎం అభినందించారు. విశాఖలో వెంటనే అకాడమీని ప్రారంభించాలన్నారు. రాష్ట్రం నుంచి మరింత మంది సింధులు తయారు కావాలని సీఎం ఆకాంక్షించారు. ప్రభుత్వం తరపున సింధుకు రూ.30 లక్షల నగదును అధికారులు అందించారు. సీఎం వైఎస్ జగన్‌ను కలవడం ఆనందంగా ఉంది. ఈ సందర్భంగా పీవీ సింధు మీడియాతో మాట్లాడుతూ, సీఎం వైఎస్ జగన్‌ను కలవడం ఆనందంగా ఉందన్నారు. ఒలింపిక్స్‌కు వెళ్లే ముందు సీఎం జగన్ ఆశీర్వదించారని, ఒలింపిక్స్‌లో మెడల్ తీసుకురావాలని కోరారని ఆమె తెలిపారు. ఏపీ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తోందన్నారు.

ఉద్యోగాల్లో స్పోర్ట్స్‌కు 2 శాతం రిజర్వేషన్ గొప్ప విషయం అని పేర్కొన్నారు. నేషనల్స్‌లో గెలిచిన వారికి వైఎస్సార్ పురస్కార అవార్డులు ఇస్తున్నారన్నారు. అకాడమీ ఏర్పాటుకు ప్రభుత్వం స్థలం కేటాయించిందని.. త్వరలోనే అకాడమీ ప్రారంభిస్తానని పీవీ సింధు తెలిపారు.



భారత ఉపరాష్ట్రపతి ఏం.వెంకయ్యనాయుడి ని శుక్రవారం ఢిల్లీలో మర్యాద పూర్వకంగా కలసిన అమలాపురం పార్లమెంటు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జి యం హరీష్ బాలయోగి.కోనసీమ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని,అలాగే విద్యా,వైద్య మొదలగు వాటికి తమ పూర్తి సహకారం అందించాలని ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు ని కోరడం జరిగింది.ఈ సందర్భంగా దివంగత లోక్‌సభ మాజీ స్పీకర్ బాలయోగి తో తనకు వున్న అనుబంధాన్ని ఉపరాష్ట్రపతి గుర్తుచేసుకున్నారు.హరీష్ బాలయోగి ఆహ్వానాన్ని అందుకున్న వెంకయ్యానాయుడు వీలు చూసుకుని కోనసీమ ప్రాంతాన్ని సందర్శిస్తానని చెప్పడం జరిగింది.ఈ సమావేశంలో శ్రీకాకుళం పార్లమెంటు సభ్యులు కింజారపు రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు.

## ముగిసిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం



అమరావతి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో ఆగస్టులో అమలు చేయనున్న నవరత్నాల పథకాలతో పాటు పలు అంశాలపై

తరువాయి 2లో..

## కేంద్ర ఆర్థిక శాఖా మంత్రికి ఘన స్వాగతం



విశాఖపట్నం : శ్రీకాకుళం, విశాఖ జిల్లాలలో రెండు రోజుల పర్యటన నిమిత్తం వచ్చిన కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ కు విశాఖ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి బుగ్గన రాజేంద్రనాద్, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్ ఎస్ రావత్, జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున, పార్లమెంట్ సభ్యులు జి.వి.ఎల్ . నర్సింహరావు, బొడ్డేడ మాదవి, రామోహన్నాయుడు, ఎం ఎల్ సిలు పి.వి.ఎన్ .మాధవ్, సోము వీర్రాజు, కస్టమ్స్ చీఫ్ కమిషనర్ రమేష్, డి సి పి గౌతమ్ శాలిని, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ రంగయ్య, ఆర్ డి ఓ పెంచల కిషోర్, తదితరులు కేంద్రమంత్రికి స్వాగతం పలికారు.



## ఏపీ నుంచి 42 వేల టన్నుల అరటి ఎగుమతులు

### రాజ్యసభలో విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు



న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్ నుంచి 2020-21లో 42 వేల 935 మెట్రిక్ టన్నుల అరటి పళ్ళ ఎగుమతి అయినట్లు వాణిజ్య శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో సాగు చేసే గ్రాండ్-9 అరటి పళ్ళకు విదేశాలలో మంచి డిమాండ్ ఉన్న విషయం వాస్తవమేనా అని రాజ్యసభలో శుక్రవారం వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ఈ విషయం చెప్పారు. అరటి వంటి వ్యవసాయోత్పత్తుల ఎగుమతులను ప్రోత్సహించడం నిరంతరం జరిగే ప్రక్రియ అని మంత్రి పేర్కొన్నారు. అగ్రికల్చరల్, ప్రాసెస్డ్ ఫుడ్ ప్రాడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ (అపెడా) వాణిజ్య మంత్రిత్వ శాఖ కింద పనిచేసే స్వయంప్రతిపత్తి కలిగిన సంస్థ. అరటి ఎగుమతులను ప్రోత్సహించడానికి అపెడా పలు చర్యలు చేపడుతోంది. వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల విధానం కింద ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం, కడప జిల్లాను ఎగుమతులకు అనువైన అరటి సాగుకు సానుకూలమైన ప్రాంతాలుగా అపెడా గుర్తించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలసి అరటి ఎగుమతుల కోసం అనేక చర్యలు చేపడుతోందని మంత్రి వివరించారు. జాతీయ పరిశోధనా సంస్థలు, ఉద్యానవన విశ్వవిద్యాలయాల సహకారంతో అరటి సాగును ప్రోత్సహిస్తోంది. ఎగుమతులు చేయగల సామర్థ్యం కలిగిన వారిని కూడగడుతోంది. ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థల ఏర్పాటును ప్రోత్సహిస్తూ అంతర్జాతీయ సర్టిఫికేషన్‌కు అవసరమైన సాగు విధానాలను అమలు చేస్తోంది. అలాగే క్రయ- విక్రయ దారులతో సమావేశాలు నిర్వహిస్తూ ఎంపిక చేసిన అరటి సాగు క్లస్టర్లలో నూరు శాథ టిస్యూ కల్చర్ అరటిని సాగు చేసేందుకు ప్రోత్సహిస్తోంది. అరటి ఎగుమతుల రవాణాకు వీలుగా ముంబైలోని పోర్టుకు నేరుగా ప్రత్యేక రైలును ప్రవేశపెట్టినట్లు మంత్రి వివరించారు.

**లక్షా 57 వేల గ్రామాలకు బ్రాడ్‌బ్యాండ్ సేవలు...**

భారత్‌నెట్ ప్రాజెక్ట్ కింద దేశంలో లక్షా 57 వేల గ్రామ పంచాయతీలకు బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీ కల్పించినట్లు

తరువాయి 2లో..

## పదో తరగతి ఫలితాలు విడుదల



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో పదో తరగతి ఫలితాలు ఈరోజు సాయంత్రం విడుదలయ్యాయి. ఏపీ విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ఫలితాలను విజయవాడలో విడుదల చేశారు. www.bse.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా ఫలితాలను తెలుసుకోవచ్చని పరీక్షల నిర్వహణ డైరెక్టర్ తెలిపారు. 2021 విద్యాసంవత్సరానికి సంబంధించి విద్యార్థుల గ్రేడ్ల వివరాలను జిల్లా, మండలం, పాఠశాల, విద్యార్థి పేరు, పుట్టిన తేదీ సెలక్ట్ చేయడం ద్వారా తెలుసుకోవచ్చని వెల్లడించారు. 2020 మార్చి, 2021 జూన్‌కు సంబంధించి విద్యార్థులకు సబ్జెక్టుల వారీగా విద్యార్థుల ప్రతిభ ఆధారంగా గ్రేడ్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ.. గ్రేడ్లు ఇచ్చేందుకు ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఛాయారతన్ కమిటీ అన్ని విషయాలూ పరిశీలించి సిఫారసులు చేసిందన్నారు. పరీక్షలు లేకపోవడం వల్ల ప్రతిభావంతులైన విద్యార్థులకు నష్టం జరుగుతుందని

తరువాయి 2లో..

## టీటీడీ స్పెసిఫైడ్ అథారిటీ కీలక నిర్ణయాలు




తిరుమల: తిరుమల తిరుపతి దేవస్థానం స్పెసిఫైడ్ అథారిటీ కీలక నిర్ణయాలు తీసుకుంది. బర్డ్ చిన్నపిల్లల ఆస్పత్రిలో వైద్య పరికరాల కొనుగోలుకు రూ.2.3 కోట్లు కేటాయించాలని నిర్ణయించింది. ఇక నెల్లూరు జిల్లాలో సీతారామస్వామి ఆలయ నిర్మాణానికి రూ.80 లక్షలు మంజూరుకు నిర్ణయం తీసుకుంది. త్రిదండి చినజీయర్ స్వామి సూచనల మేరకు 10 ఆలయాల పునర్నిర్మాణం కోసం రూ.9 కోట్లు వినియోగించాలని చర్చించింది. 2021-22 ఏడాదికి 12 లక్షల డైరీలు, 8 లక్షల క్యాలండర్లు, 2 లక్షల చిన్న డైరీలు ముద్రించాలని, గ్రీన్ ఎనర్జీ వినియోగం కోసం 35 ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుకు నిర్ణయించింది. అథారిటీ చైర్మన్ జవహర్‌రెడ్డి అధ్యక్షతన తొలిసారి ఈ సమావేశం జరిగింది. తిరుమల అభివృద్ధి పనుల నిధుల కేటాయింపుపై సమావేశంలో చర్చించారు.

## స్మార్ట్ సిటీ డెవలప్మెంట్ కి రావాల్సిన నిధులు మంజూరు చేయండి

### సీఎం జగన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన విశాఖ స్మార్ట్ సిటీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జి.వి

తాడేపల్లి : విశాఖ స్మార్ట్ సిటీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జీ. వెంకటేశ్వరరావు (జి.వి) శుక్రవారం ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.క్యాబినెట్ మీటింగ్ అనంతరం వెలుపలికి వచ్చిన సీఎం వైఎస్ జగన్, జి.వి ని చిరునవ్వు మందహాసంతో ఆప్యాయంగా పలకరించారు. అంతకు మునుపే సీఎంను కలిసిన చైర్మన్ జి.వి తనని చైర్మన్ గా నియమించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తదుపరి విశాఖ స్మార్ట్ సిటీ అభివృద్ధికి సంబంధించి ఇప్పటికే పెండింగ్ లో ఉన్న పలు ప్రాజెక్టుల వేగవంత ప్రక్రియ, అలాగే నూతన ప్రాజెక్టులు శ్రీకారం తదితర అంశాలపైన ప్రముఖంగా చర్చించారు.. దీనిపై సీఎం జగన్ సానుకూలంగా స్పందించినట్లు గా చైర్మన్ జి.వి తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ అభివృద్ధికి సంబంధించి తాను ఇతోధికంగా కృషి చేసేందుకు నిరంతరం ప్రయత్నిస్తారని స్పష్టం చేశారు.






## తల్లిపాల వారోత్సవాలులో పాల్గొన్న నగర మేయర్



విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ఆరిలోవ గాంధీ నగర్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలులో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ తల్లి పాలు పట్టడం వలన బిడ్డకు వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని, పిల్లలు ఆరోగ్యంగా ఉండడమే కాకుండా వారిలో చురుకు తనము ఎదుగుదల బాగుంటుందని, పాలు బిడ్డకు ఇవ్వడం వలన తల్లికి బ్రెస్ట్ క్యాన్సర్ వంటి రోగాలు దరిచేరవని, పిల్లలకు వైఎస్ఆర్ కిట్లు అందించడం జరుగుతుందని మేయర్ అక్కడికి హాజరైన తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా. అనితా, సి.డి.పి.ఓ. వెంకటరమణకుమారి తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి సంక్షేమ పథకాలలో వెనకడుగు లేదు



శ్రీకాకుళం : అభివృద్ధి సంక్షేమ పథకాల విషయంలో ప్రభుత్వం వెనకడుగు వేసే ప్రసక్తే లేదని శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. జగనన్న పచ్చతోరణం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా సరుబుజ్జిలి మండలం పెదపాలెం గ్రామం నుండి పాలవలస గ్రామం వరకు రోడ్డుకిరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని శాసనసభాపతి తమ్మినేని సీతారాం శుక్రవారం ప్రారంభించారు. అనంతరం పాలవలస గ్రామం లో జగనన్న కాలనీలో ఉమ్మడి గృహ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణ కార్యక్రమం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మానస పుత్రిక అని, 31 లక్షల ఇళ్లు దేశంలో ఎక్కడా ఇప్పటి వరకు నిర్మించ లేదని అన్నారు. ఇళ్ల నిర్మాణ కార్యక్రమం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చాలా దగ్గరగా మోనిటరింగ్ చేస్తున్నారని, ఇళ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. స్థానిక పరిపాలనా వ్యవస్థను మెరుగు పరిచే నాయకుడికి సంపూర్ణమైన అభినందనలు తెలియజేస్తున్నానని సీతారాం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, స్థానిక నాయకులు బెవర మల్లేశ్వరరావు, కె వి జి సత్యనారాయణ, సురావరపు నాగేశ్వరరావు తదతరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## ఏపీ నుంచి 42 వేల టన్నుల అరటి ఎగుమతులు

పంచాయతీ రాజ్ శాఖ సహాయ మంత్రి శ్రీ కపిల్ మోరేశ్వర్ పాటిల్ వెల్లడించారు. రాజ్యసభలో విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ 2023 ఆగస్టు నాటికి దేశంలోని అన్ని గ్రామాలకు బ్రాడ్‌బ్యాండ్ సేవలను అందించే విధంగా భారత్‌నెట్ ప్రాజెక్ట్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈ ఏడాది జూలై 9 నాటికి దేశంలో లక్షా 57 వేల 919 గ్రామ పంచాయతీలకు బ్రాడ్‌బ్యాండ్ సదుపాయం కల్పించినట్లు చెప్పారు. భారత్‌నెట్ ప్రాజెక్ట్ ఫేజ్ 1 కింద కేవలం అండర్ గ్రౌండ్ ఆప్టిక్ ఫైబర్ కేబుల్ కింద గ్రామ పంచాయతీలకు బ్రాడ్‌బ్యాండ్ సేవలు కల్పించే పనులు చేపట్టడంతో రైట్ ఆఫ్ వే సమస్యలతో ప్రాజెక్ట్ అమలులో సమస్యలు తలెత్తినట్లు మంత్రి చెప్పారు. భారత్‌నెట్ ఫేజ్ 2 కింద ఆంధ్రప్రదేశ్‌తో సహా 8 రాష్ట్రాలలో 65 వేల గ్రామ పంచాయతీలకు బ్రాడ్‌బ్యాండ్ సదుపాయం కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌ను ఆయా రాష్ట్ర ప్రభుత్వాల సారధ్యంలో అమలు జరుగుతోంది. అయితే నిర్దేశించిన లక్ష్యం మేరకు పనులు జరగనందున ప్రాజెక్ట్ గడువుపై దాని ప్రభావం పడుతోందని చెప్పారు.

## పదో తరగతి ఫలితాలు విడుదల

మంత్రి అభిప్రాయపడ్డారు. గ్రేడ్లు ఇవ్వాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారని తెలిపారు. ఫార్మేటివ్, సమ్మేటివ్ అసెస్‌మెంట్ ఆధారంగా గ్రేడ్లు విభజించినట్టు చెప్పారు. గ్రేడ్ల కేటాయింపు వల్ల ఏ విద్యార్థికీ నష్టం వాటిల్లదన్నారు. కరోనా వల్ల రెండో ఏడాది కూడా పరీక్షలు నిర్వహించలేకపోయామని మంత్రి వివరించారు.

## ముగిసిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం

చర్చించి నిర్ణయాలు తీసుకున్నట్లు అధికారవర్గాల సమాచారం. జగనన్న విద్యాకానుక, నాడు-నేడు, శాటిలైట్ ఫౌండేషన్ స్కూళ్లు, ఫౌండేషన్ స్కూళ్లు, ఫౌండేషన్ ప్లస్ స్కూళ్లు, ప్రీ హైస్కూళ్లు, హైస్కూళ్లు, హైస్కూల్ ప్లస్ ఏర్పాటుపై కేబినెట్‌లో చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఈ నెల 10న అమలు చేయనున్న 'వైఎస్ఆర్ నేతన్న నేస్తం' పథకంపై చర్చించినట్లు సమాచారం. ఈ సమావేశంలో పలు అంశాలకు ఆమోదం తెలిపినట్లు తెలుస్తోంది.

## గెడ్డలను ఆధునీకరించండి

### - జివిఎంసి కమిషనర్ డా.జి.సృజన



విశాఖపట్నం :- రానున్నది వర్షాకాలం కనుక గెడ్డలను చెత్త లేకుండా శుభ్రపరచి ఆధునీకరించాలని జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె 5వ జోన్ 43వ వార్డు పరిధిలోని మాదేటి గార్డెన్స్, అక్కయ్యపాలెం, పోస్ట్ ఆఫీస్ రోడ్డు, నందగిరి నగర్, శ్రీనివాస్ నగర్ తదితర ప్రాంతాలలో వార్డ్ కార్పొరేటర్ పి. ఉషశ్రీతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డులోని ప్రధాన రహదార్లుల సరిగా శుభ్రపరచడం లేదని, వెంటనే శుభ్ర పరచాలని శానిటరీ అధికారులను ఆదేశించారు. కాలువల మీద ఉన్న పైపులైనులను ఒక క్రమ పద్ధతిలో కాలువల అంచున క్లిప్పుల ద్వారా బిగించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వార్డులలో పలు చోట్ల త్రాగునీరు చాలా చిన్న దారగా వస్తుందని స్థానిక ప్రజలు తెలపగా కమిషనర్ స్పందిస్తూ పరిశీలించి దార వేగం పెంచాలని సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్ ను ఆదేశించారు. జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం. కాలనీ దగ్గర బోరు పనిచేయడం లేదని, దానిని రిపేర్ చేయించాలని ఆదేశించారు. శ్రీనివాస నగర్, నందగిరి నగర్లో ఉన్న మూడు రహదరి వంతెనలు శిధిలావస్థలో ఉన్నందున, నూతనంగా నిర్మించుటకు అంచనాలు తయారు చేయాలని, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పాత పోస్ట్ ఆఫీస్ రోడ్ లో ఉన్న గెడ్డపై చిన్న బ్రిడ్జిని 40 అడుగుల వెడల్పుతో పెంచాలని కార్పొరేటర్ కమిషనర్ దృష్టికి తీసుకురాగా కమిషనర్ దాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. వచ్చే మూడు నెలల్లో వర్షాకాలంని దృష్టిలో పెట్టుకుని సీజనల్ వ్యాధులపై దృష్టి సారించాలని, డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రబలకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మలేరియా పై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సును పరిశీలించి సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి కె.ఎస్.ఎల్.జి. శాస్త్రి, ఐదవ జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, కార్యనిర్వాహక ఇంజినీర్లు చిరంజీవి, ఎ.శ్రీనివాస రావు, ఎసిపి మధుకుమార్, ఎఎంఒహెచ్ రాజేష్, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఇతర పంటల వైపు మొగ్గు చూపాలి

### - శాసన సభ్యులు ధర్మాన ప్రసాదరావు



శ్రీకాకుళం : దేశంలో అవసరాలకు మించిన ఉత్పత్తి వరి లో వస్తుందని, కనుక వరి నుంచి ఇతర పంటల వైపు రైతులు మొగ్గు చూపాలని శాసన సభ్యులు ధర్మాన ప్రసాదరావు తెలిపారు. వరికి బదులుగా మొక్క జొన్న, సోయా, నూనె గింజలు లాంటి పంటలు సాగు చేయాలని సూచించారు. మారుతున్న పరిస్థితులు తగ్గట్టుగా రైతులు కూడా మారాలని, దానికి అనుబంధంగా పనిచేస్తున్న సంస్థలు ఆయా ప్రాంతాల రైతులకు కొత్త పంటల కోసం తెలుపుతూ.. మెలకువలు నేర్పడం, భూమిని సారవంతం చేయడం వంటి చర్యలు చేపట్టాలని అని అన్నారు. శుక్రవారం అంపోలు వ్యవసాయ మార్కెట్ కమిటీలో రూ.40లక్షల అంచనా విలువతో నూతనంగా నిర్మిస్తున్న మార్కెట్ కమిటీ కార్యాలయం భవనం మొదటి అంతస్థు పనులకు, రూ.27 లక్షలతో నిర్మిస్తున్న బీ. టి రోడ్డు పనులకు శాసనసభ్యులు ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ధర్మాన మాట్లాడుతూ గతంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో మార్కెట్ కమిటీకి స్థలం కేటాయించి, కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రైతు సంక్షేమం, వ్యవసాయానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, అందులో భాగంగా ఇన్ని పథకాలు అందిస్తున్నమన్నారు. పంట వేసే దశ నుంచి పంట అమ్ముకునే దశ వరకు పలు రకాల పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. గ్రామంలోనే ఆర్బీకే లు ఏర్పాటు చేసి రైతులకు కల్తీలేని నాణ్యమైన విత్తనాలను అందిస్తున్నామని పేర్కొన్నారు. వంశధార రెండో ఫేజ్ పూర్తయితే మండు వేసవిలో నీరు అందించి, తద్వారా వరి తో పాటుగా ఇతర పంటలు కూడా పండించవచ్చని తెలిపారు, ఒడిశా తో ఉండే వివాదం కొలిక్కి రావడం, ట్రిబ్యునల్ తీర్పు అనుకూలంగా రావడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా చాలా పట్టుదలతో ఉండడంతో నెరడీ బెరేజీ పూర్తవుతుందని అన్నారు. నాటి ముఖ్యమంత్రి దివంగత వై.ఎస్.ఆర్ ప్రారంభించిన వంశధార ప్రోజెక్టు ను పూర్తి చేయాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏమ్మార్వో జన్ని రామారావు, ఎంపిడివో రాం మోహన్, ఎడీఎ రవి ప్రకాష్, మండల ప్రత్యేక అధికారి గుత్తి రాజారావు.ఏఎంసీ చైర్మన్ ముకళ్ల తాత బాబు, అగ్రి మిషన్ సభ్యులు గోండు రఘు రాం, తూర్పు కాపు చైర్మన్ మామిడి శ్రీకాంత్, జెడ్పి మాజీ చైర్మన్ వై.వి సూర్య నారాయణ, డిసిఎంయస్ మాజీ చైర్మన్ గోండు కృష్ణ మూర్తి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎమ్.వి పద్మావతీ, మాజీ ఎంపిపి అంబటి శ్రీనివాసరావు, మాజీ ఎఎంసి చైర్మన్ బోరా చిన్నంనాయుడు, ఎఎంసి వైస్ చైర్మన్ లాలబహుధుర్ శాస్ట్రీ, చల్లా శ్రీనివాసరావు, కొనర్క్ శ్రీనివాసరావు, సుంకరి కృష్ణ కుమార్, సర్పంచ్ గోండు జయరాం, బరాటం రామ శేషు, పీస శ్రీహరి, యాల్లా నారాయణ, అల్లు లక్ష్మీ నారాయణ, చిట్టి రవికుమార్, చాంగల్ రావు, బాన్నా నర్సింగరావు, పొన్నాడా ఋషి, యజ్జల గురుమూర్తి, బొచ్చెన రాజేష్, నాయుడు, ఎఎంసి సెక్రటరీ రవి కిరణ్, ఎఎంసి డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి 'ఐ' కేంద్రం ఏర్పాటు చేయండి

### - వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని కోరిన డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య



వెలగపూడి : శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నియోజకవర్గం లోని నరసన్నపేట పట్టణంలో ముఖ్యమంత్రి 'ఐ' (కంటి వైద్యశాల) కేంద్రం మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నానిని శుక్రవారం యువ నాయకుడు డాక్టర్. ధర్మాన కృష్ణ చైతన్య కోరారు. వెలగపూడి సచివాలయం 5వ బ్లాక్ లో వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని కలిసి నియోజక వర్గంలోని పలు అంశాలపై చర్చించారు. గతంలో నరసన్నపేటకు మంజూరైన నేత్రాలయం చిత్తూరు జిల్లాలోని నారావారి పల్లెకు తరలిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే నరసన్నపేట ఆస్పత్రి, బుడితి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో డిజిటల్ ఎక్స్ రే యూనిట్లను ఏర్పాటు చేయాలని కోరారు. నరసన్నపేటలో మాతా, శిశు సంరక్షణ కేంద్రాల నిర్మాణం పనులను, వంద పడకల ఆసుపత్రి విస్తరణ పనులను వేగవంతం చేసేలా ఆదేశాలు జారీ చేయాలని విన్నవించారు.

దీనిపై సానుకూలంగా స్పందించిన డిప్యూటీ సీఎం ఆళ్ల నాని అప్పటికప్పుడు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆయా పనుల ప్రగతిపై నివేదిక అందజేయాలని అధికారులకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి నాని సూచించారు. ఏలూరు కార్పొరేషన్లో భారీ విజయం సాధించిన విషయాన్ని గుర్తు చేస్తూ కృష్ణ చైతన్య శుభాకాంక్షలు తెలిపారు.

## వ్యాక్సినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన జివిఎంసి మేయర్



విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి శుక్రవారం మల్కాపురం ఎఫ్.ఆర్.యు. కేంద్రంలో జరుగుతున్న వ్యాక్సినేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కరోనా నియంత్రణకు వాక్సినేషన్ చురుగ్గా జరగాలని మేయర్ వైద్యసిబ్బందిని ఆదేశించారు. నేడు స్పెషల్ డ్రైవ్ ద్వారా జివిఎంసి పరిధిలోని అన్ని పట్టణ ప్రాథమిక కేంద్రాలలోనూ సచివాలయాలలో లక్ష మందికి వ్యాక్సినేషన్ వేయడం జరుగుతుందని, సాయంత్రానికి ఈ లక్ష్యాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 45 సంవత్సరాలు పైబడిన వారు, గర్భిణీ స్త్రీలు, ఐదు సంవత్సరాల లోపు పిల్లలున్న తల్లులకు, టీచర్స్ కు వేయడం జరుగుతుందని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, వ్యాక్సినేషన్ కేంద్రాల వద్ద సిబ్బందికి సహకరించి, ఒక క్రమ పద్ధతిలో వ్యాక్సినేషన్ వేయించుకోవాలని, కోవిడ్ నిబంధనలు పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎఫ్.ఆర్.యు. కేంద్రంలోని పరిసరాలను, మరుగుదొడ్లను పరిశీలించి వాటిని ఉపయోగించిన వెంటనే శుభ్రపరచాలి శానిటరీ అధికారులను ఆదేశించారు. మరుగుదొడ్ల నిర్వహణ సరిగా లేదని వాటిని శుభ్రపరచి ఫినాయిల్ వాడాలని శానిటరీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పూర్ణశ్రీ, పి.వి.సురేష్, గేదెల లావణ్య, ప్రధాన వైద్యాధికారి డా.కె.ఎస్.ఎల్.జి.శాస్త్రి, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన కమిషనర్



విశాఖపట్నం : అక్షయపాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో జివిఎంసి పారిశుద్ధ్య కార్మికులకు, మలేరియా సిబ్బందికి నిత్యవసర సరకులను జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన ప్రధాన కార్యాలయ సమావేశమందిరంలో శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అక్షయ పాత్ర ఫౌండేషన్ వారు 1000 మంది పారిశుద్ధ్య కార్మికులకు, మలేరియా సిబ్బందికి నిత్యవసర సరుకులు ఇచ్చారని, కరోనా వైరస్ కారణంగా చాలా మందికి పనులు లేక ఆర్థికంగా చాలా ఇబ్బంది పడుతున్న తరుణంలో మేము ఉన్నామని అని అక్షయపాత్ర ఫౌండేషన్ వారు పేద ప్రజలను ఆదుకోవడం కోసం ఈ సంవత్సరం జూన్ 28వ తేదీ నుండి జివిఎంసి పరిధిలోని వివిధ ప్రాంతాలలో ఉన్న నిరుపేదలకు దాదాపు 15,500 నిత్యవసర కిట్లును అందించారని, నిరాశ్రయులకు వివిధ ఆస్పత్రులలోని రోగులకు, రోగి అటెండర్లకు భోజనం అందించి వారి ఆకలిని తీర్చారని, ఈ సేవా కార్యక్రమాలు ఇంకా కొనసాగిస్తున్నందుకు వారిని కమిషనర్ అభినందించారు. ఇదే స్ఫూర్తితో ఇటువంటి సేవా కార్యక్రమాలను చేయుటకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి నిరుపేదలను ఆదుకోవాలని కమిషనర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ డా. వి. సన్యాసిరావు, ప్రధాన వైద్యాధికారి కె.ఎస్.ఎల్.జి.శాస్త్రి, బయోలజిస్ట్ కె.వి. దొర అక్షయపాత్ర ఫౌండేషన్ సభ్యులు యదురాజా, తదితరులు పాల్గొన్నారు.

# సి.హెచ్.డబ్ల్యూ లను ఆశా కార్యకర్తల గా మార్చి రూ.10వేలు జీతం ఇవ్వాలి



పాడేరు : రాష్ట్ర వ్యాప్తంగా గా గిరిజన గ్రామాల్లో పని చేస్తున్నా కమ్యూనిటీ హెల్త్ వర్కర్ లను ఆశా కార్యకర్తలు గా మార్పు చేయాలని శుక్రవారం జరిగిన సమావేశం డిమాండ్ చేసింది మారుమూల గిరిజన గ్రామాల్లో కమ్యూనిటీ హెల్త్ వర్కర్ గత ఐదు సంవత్సరాలుగా వైద్య సేవలు అందిస్తున్నారు ఆశా కార్యకర్తల తో సమానంగా పని చేస్తున్నారు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాల్సి ఉండగా ఆశా కార్యకర్తలకు పదివేల రూపాయలు ఇస్తున్నారు కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకు నాలుగు వేల రూపాయలు మాత్రమే జీతం ఇస్తున్నారు యూనిఫామ్ మెడికల్ కిట్లు ఇవ్వడం లేదు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పినా దీనిని అమలు చేయడం లేదు కమ్యూనిటీ హెల్త్ వర్కర్ గర్భిణీ బాలింతలకు ఆస్పత్రి తనిఖీలకు తనిఖీలకు డెలివరీ లకు సొంత ఖర్చులతో వెళ్తున్నారు ఇచ్చే నాలుగు వేలు జీతం ప్రయాణ ఖర్చులు కి అయిపోతున్నాయి. ఐటీడీఏ అధికారులకు ఎన్నిమార్లు చెప్పినా ఈ సమస్యను పరిష్కరించడం లేదు కావున కమ్యూనిటీ హెల్త్ వర్కర్ లను ఆశల గా మార్పు చేయాలని లేదా 10,000 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.శంకరరావు, ఏపీ. కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శి లు కె.పద్మా, చిన్ని,కె.శేషమ్మ,, విజయకుమారి,సుబ్బలక్ష్మి, సింహాచలం, విజయ లక్ష్మి, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎల్.సుందరరావు ఆధ్వర్యంలో జరిగింది.

# ఇండియన్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో
# రిటైల్ & ఎంఎస్ఎంఇ ప్రాసెసింగ్ సెంటర్ ప్రారంభం



**విశాఖపట్నం ఇండియన్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో గృహ ఋణములు మరియు వాహన ఋణములను రిటైల్, అగ్రి మరియు ఎంఎస్ఎంఇ ప్రాసెసింగ్ సెంటర్ (ఆర్ఏఎంపిసి) వద్ద ప్రారంభించారు.**

విశాఖపట్నం : విశాఖపట్నం, సుబ్బలక్ష్మి కళ్యాణ మండపం దగ్గర ఇండియన్ బ్యాంక్, ఇండియాలో 7వ అతిపెద్ద పబ్లిక్ సెక్టార్ బ్యాంక్ సెంట్రలైజ్డ్ ప్రాసెసింగ్ సెంటర్ ను రిటైల్ మరియు ఎంఎస్ఎంఇ ఋణములను ప్రాసెసింగ్ చేయుటకు రిటైల్ & ఎంఎస్ఎంఇ ప్రాసెసింగ్ సెంటర్‌ను ప్రారంభించినది. ఆర్ఏఎంపీసీ అన్ని రకాల హెూమ్ లోన్స్, వెహికల్ లోన్స్, మార్ట్ గేజ్ లోన్స్, అగ్రి ప్రోసెసింగ్ అన్ని రకాల ప్రతిపాదనలను అనగా రూ. 10 లక్షలు పైబడిన లోనను సులభతరంగా మరియు త్వరితగతిన సెంట్రల్ ప్రాసెసింగ్ చేయు చున్నది. ఆర్ఏఎంపీసీ విశాఖపట్నం సుబ్బ లక్ష్మి కళ్యాణ మండపం దగ్గర, శ్రీకాకుళం, విజయ నగరం, విశాఖపట్నం మరియు తూర్పు గోదావరి ఈ 4జిల్లాలలోని 76 బ్రాంచీలలో ఋణములను మంజూరు చేయుటకు పనిచేయుచున్నది. ప్రస్తుతం ఇండియన్ బ్యాంక్ పండుగల సందర్భంగా ది.01.08. 2021 నుండి 31.08.2021 కాల పరిమితితో ఆకర్షణీయమైన వడ్డీరేటు మరియు కన్సెషన్ ప్రాసెసింగ్ ఛార్జీలతో సంబరాలు నిర్వహిస్తున్నది. ఇప్పుడు ఖాతాదారులు హెూమ్ లోన్స్ కి 6.85% మరియు వెహికల్ లోన్స్ కి 7.90% అతి తక్కువ వడ్డీ రేటులో లోన్స్ పొందుటకు మరియు ప్రాసెసింగ్ ఛార్జీలు 50% కన్సెషతో సదుపాయాన్ని ఉపయోగించు కొనగలరు. ఇండియన్ బ్యాంక్, మార్కెటింగ్ స్ట్రాటజీలో భాగంగా, ప్రతి 15 రోజులకు స్పెషల్ రిటైల్ & ఎంఎస్ఎంఇ లోన్ క్యాంపెయిన్ సంబరాలు నిర్వహిస్తున్నది.

బ్యాంక్ అధికారులు అనేక సెగ్మెంట్‌లోని ఖాతాదారులను అందుబాటులోకి తెచ్చినారు. అందులో 46 మంది ఖాతాదారు లకు/ వ్యక్తులకు రూ. 13.48 కోట్లు ది. 06.08.2021న సిహెచ్. వెంకట రమణారావు, డిప్యూటీ జనరల్ మేనేజర్ సందీప్ పట్నాయక్ మరియు ఆర్ఏఎంపీసీ హెడ్ యన్.సి. సమల్‌ల సమక్షంలో మంజూరు చేసిన ఋణాలను ఇవ్వడం జరిగింది.

# లాజిస్టిక్స్ రంగంలో ఉపాధి అవకాశాలు

**- నైపుణ్యాలను అందిస్తూ, ఉపాధి కల్పించే కోర్సుల నిర్వహణకు సిద్ధం**

**- వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి**



ఎల్ఎస్‌సి ప్రతినిధులను సత్కరిస్తున్న వీసీ ప్రసాద రెడ్డి

ఆంధ్రాయూనివర్సిటీ : లాజిస్టిక్స్ రంగంలో ఉపాధి అవకాశాలు విస్తృతం అవుతున్నాయని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. వీటికి అనుగుణంగా నైపుణ్యాలను అందిస్తూ, ఉపాధి అవకాశాలను విస్తృతం చేసే నూతన కోర్సులను నిర్వహించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. శుక్రవారం పాలక మండలి సమావేశ మందిరంలో ఆయన లాజిస్టిక్స్ స్కిల్ కౌన్సిల్ బృందం సభ్యులతో సమావేశమయ్యారు. ఏయూ సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీస్, ఏయూ స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్‌లను సమన్వయం చేస్తూ లాజిస్టిక్స్ రంగానికి ఉపయుక్తంగా కోర్సును తీర్చిదద్దుతామన్నారు. దేశానికి అవసరమైన విలువైన మానవ వనరులను అందించే బాధ్యతను సమర్ధవంతంగా నిర్వర్తించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డికి ఉన్నత విద్యపై అమిత ఆసక్తి ఉందన్నారు. రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను కల్పిస్తూ, నాలుగేళ్ల డిగ్రీ విద్యను ప్రవేశ పెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. నూతన విద్యా విధానంలో పేర్కొన్న విధంగా నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారన్నారు. విశ్వవిద్యాలయం అకడమిక్ సెనేట్‌లో చర్చించి దీనిపై నిర్ణయం తీసుకుంటా మన్నారు.

లాజిస్టిక్స్ స్కిల్ కౌన్సిల్ సిఈఓ కెప్టెన్ టి.ఎస్ రామానుజన్ మాట్లాడుతూ లాజిస్టిక్స్ రంగాన్ని 12 ఉప విభాగాలుగా విభజించి సర్టిఫికేట్, డిప్లమో, అడ్వాన్స్‌డ్ డిప్లమో, యూజీ డిగ్రీలను అందించడం జరుగుతోందన్నారు. రక్షణ రంగాల ఉద్యోగులకు, విద్యార్థులకు సైతం ఉపయుక్తంగా కోర్సులను రూపకల్పన చేయడం సాధ్యపడుతుందన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, సిడిఎస్ సంచాలకులు ఆచార్య కె.నిరంజన్, ఎస్ఎస్‌సి ఎడ్యుకేషనల్ ఇనీషియేటివ్స్ హెడ్ ఆచార్య ఎస్.గణేషన్, ఏయూ సిడిఎస్ సమన్వయకర్త ఉజ్వల్ కుమార్ ఘటక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్ఎస్‌సి ప్రతినిధులను వీసీ సత్కరించారు.

# లబ్ధిదారులే ఇళ్లు నిర్మించుకోవాలి : హౌసింగ్ జేఈ రామలింగస్వామి

మాకవరపాలెం : జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణ పథకంలో భాగంగా మండలంలో ఇళ్ల పట్టాలు పొందిన లబ్ధిదారులు సోమవారం నుంచి సొంతంగా ఇళ్ల నిర్మాణాలు చేసుకోవాలని హౌసింగ్ విభాగం జేఈ రామలింగస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. మొత్తం 31 పంచాయతీలకు గాను 1064 మంది లబ్ధిదారులను ఎంపిక చేశామన్నారు.

ఇప్పటికే అన్ని గ్రామాల్లో ఇళ్ల పట్టాలు పొందిన వారికి లేఅవుట్‌లు సిద్ధం చేసినట్లు చెప్పారు. అయితే కొండలఅగ్రహారం గ్రామానికి చెందిన వారికి స్థలం లేకపోవడంతో నేటికీ ఇళ్ల పట్టాలు మంజూరు చేయలేదన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు లబ్ధిదారుడే నేరుగా ఇళ్ల నిర్మాణం చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ నిర్మాణాల కోసం ప్రభుత్వం నుంచి రూ.లక్షా 80వేల నగదు దశల వారీగా మంజూరు కానుందన్నారు.

అలాగే నాలుగు ట్రాక్టర్ల ఇసుకను ఉచితంగా అందిస్తారన్నారు. అంతేకాకుండా ఇంటి పట్టా పొందిన మహిళ డ్వాక్రా సభ్యురాలు అయితే రూ.25వేల రుణం ఇస్తారని, దానిని తిరిగి చెల్లించాల్సి ఉంటుందన్నారు.

# షీలానగర్ కాలనీ సమస్యలు పరిష్కారం చేయాలని వినతి



గాజువాక: 69 వ వార్డు షీలా నగర్ లో గల కాలనీ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ షీలా నగర్ కాలనీ ప్రెసిడెంట్ జి సుబ్బారావు స్థానిక ఎమ్మెల్యే నాగిరెడ్డి కి శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యే నాగిరెడ్డి స్వగృహంలో సుబ్బారావు కలిసి కాలనీ సమస్యలను తెలిపారు. ఈ సందర్భంగా జి.సుబ్బారావు మాట్లాడుతూ షీలా నగర్ లో వారాంతపు జరిగే సంత సమస్యను, అవుట్ పార్కింగ్ సమస్య వెంటనే పరిష్కారం చేయాలని ఎమ్మెల్యే నాగిరెడ్డికి చెప్పడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ సమస్యను వెంటనే పరి ష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తామన్నారు. సుబ్బారావు వెంట కాలనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రఘు ఇంజినీరింగ్ కాలేజ్ విద్యార్థినులకు
# దిశ యాప్ పై అవగాహన కార్యక్రమం



భీమునిపట్నం : భీమిలి మండలం దాకమర్రి రఘు ఇంజినీరింగ్ కాలేజ్ విద్యార్థినులకు దిశ యాప్ యొక్క అవశ్యకత దాని యొక్క ప్రయోజనముల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విశాఖ నార్త్ జోన్ ఎసిపి సిహెచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని దిశ యాప్ ను గుగుల్ స్టోర్ నుండి పొందాలని అపద సమయం లో దీని యొక్క వియోగమును తెలియజేశారు. భీమిలి సిఐ జీ.వి.రమణ మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్థితుల్లో విద్యార్థినిలు మహిళలు ఎన్నో రకములైన ఇబ్బందులకు దిశ యాప్ ద్వారా పరిష్కరించు కొన వచ్చునని సైబర్ క్రైమ్ లు జరగకుండా కాపాడుకోవాలని ఈ యాప్ డౌన్ లోడ్ చేసుకోవడానికి ఎటువంటి అపోహలు పనికిరాదని నిరభ్యం తరంగా అందరూ వినియోగించు కోవచ్చు నని తెలియజేశారు. ముఖ్యంగా ఈ యాప్ ద్వారా పిర్యాదు దారుని ఎటువంటి సమాచారం బైటకి వెళ్ళదని అన్నారు. ఈ కార్య క్రమంలో కళాశాల వైస్ ప్రిన్స్‌పాల్ విజయకుమార్, విభాగాధిపతులు మొదటి ద్వితీయ సంవత్సరం విద్యార్థునులు పాల్గొన్నారు.

# బిజినెస్ బై బ్రాహ్మిన్స్ గ్రూప్ వారి ఆధ్వర్యంలో
# మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న బిటో ఎక్సపో




విశాఖపట్నం : బిజినెస్ బై బ్రాహ్మిన్స్ గ్రూప్ వారి ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న బిటో ఎక్సపో వెంకోజి పాలెంలోగల సిఎమ్ఆర్ ఫంక్షన్ హాల్లో ప్రారంభం అయింది. ఈ కార్యక్రమానికి జీవీఎంసీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ కె.ఎస్ఎల్.జి శాస్త్రి ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభించారు 70 కి పైగా వివిధ రాకలైన వస్తువులు మరియు తినుబండారల స్టాల్స్ ను ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో విశ్రాంత పోలిస్ అధికారి టి.ఎస్.ఆర్ ప్రసాద్, స్వర్గీయ ద్రోణంరాజు శ్రీనివాసరావు తనయుడు ద్రోణం రాజు శ్రీవత్సవ, కావూరు చరణ్ కుమార్, కేశాప్రగాఢ నరసింహ మూర్తి, పరిమి గిరి, పరిమి నాగేంద్ర, దూసి రాగేశ్వర్‌రావు, సాగర్, తదితరులు పాల్గొన్నారు. ఆదివారం వరకు జరిగే ఈ ప్రదర్శనకు (టైమింగ్స్ 10.00 టు 8.00) అందరూ ఆహ్వానితులేనని నిర్వా హకులు తెలిపారు.

# విశాఖ జిల్లా యోగ అసోసియేషన్ అధ్యక్షులు గా
# పుల్లేటి సతీష్ నియామకం



**విశాఖ జిల్లా యోగ అసోసియేషన్ అధ్యక్షులు గా నియామకమైన పుల్లేటి సతీష్**

చోడవరం : విశాఖ జిల్లా యోగ అసోసియేషన్ అధ్యక్షులుగా చోడవరం పతంజలి యోగా కేంద్రం నిర్వాహకులు, యోగా గురు పుల్లేటి సతీష్ ను నియమించినట్లు శుక్రవారం ఆయన తెలిపారు. కడప జిల్లా రాయచోటిలో ఈనెల1,2 తేదీల్లో ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ యోగ అసోసియేషన్ సమావేశంలో స్టేట్ సెక్రటరీ అల్లాడ రవికుమార్ తెలిపారన్నారు. విశాఖ జిల్లా యోగ అసోసియేషన్ అధ్యక్ష పదవితో పాటు ఏపీ స్టేట్ యోగ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ బాధ్యతలను ఇవ్వడం జరిగిందని, తనపై నమ్మకం ఉంచి ఈ పదవికి ఎంపిక చేసిన అసోసియేషన్ సభ్యులకు సతీష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ బంగారు కృష్ణ, ఎమ్మెల్యే ధర్మశ్రీ సోదరుడు పప్పల వెంకట రమణ మూర్తి, పసుమర్తి అశోక్, పసుమర్తి గుప్త, ఓరుగంటి రాంబాబు, భోగ వెల్లి గణేష్, చోడవరం పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ పుల్లేటి వెంకటరావు స్థానికులు సతీష్ కు అభినందనలు తెలిపారు.

**- ప్రతి ఒక్కరు యోగాను దినచర్యగా అమర్చుకోవాలి.**

**- యోగా గురువు పుల్లేటి సతీష్**

మానవుని సంపూర్ణ ఆరోగ్యానికి ప్రతి ఒక్కరూ తమదైన చర్యల్లో భాగంగా యోగాను అలవర్చుకోవాలని యోగ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, చోడవరం పతంజలి యోగ కేంద్రం గురు పుల్లేటి సతీష్ అన్నారు. స్థానిక విలేఖర్లతో ఆయన మాట్లాడుతూ యోగా అనేది ఒక యోగమని, మన పూర్వీకులు మనకు అందించిన మానవజాతి సంపదని, ప్రతిరోజు యోగా చేయడం ద్వారా మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చున్నారు. కుల,మత బేధాలు ,పిల్లలు ,పెద్దలు అనే వయోభేదం, స్త్రీ పురుషులు అనే తారతమ్యం లేకుండా అందరూ యోగా భ్యాసం చేయాలని, ఇటీ వల ప్రపంచం యావత్తు యోగా భ్యాసం విలువ తెలుసుకొని మంచి ప్రాధాన్యత ఇస్తున్నా రన్నారు. యోగ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా యోగ అభి వృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కర్రి మధురవాణికి ఎంఫిల్ డిగ్రీ ప్రధానం

## ఉత్తర్వులు అందజేసి అభినందించిన వీసీ ప్రసాద రెడ్డి



ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్యా విభాగం పరిశోధక విద్యార్థిని కర్రి మధుర వాణికి ఎంఫిల్ డిగ్రీ ప్రధానం చేసింది, సంబంధిత ఉత్తర్వులను శుక్రవారం ఉదయం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో మధురవాణికి అందించి, అభినందించారు. అంబేద్కర్ విశ్వవిద్యాలయం (శ్రీకాకుళం) ఉపకులపతి, ఏయూ విద్యా విభాగం విశ్రాంత ఆచార్యులు నిమ్మ వెంకట రావు పర్యవేక్షణలో 'మత్స్యకార కుటుంబాలలో విద్యా రంగంపై అవగాహన' అంశంపై జరిపిన పరిశోధనకు ఎంఫిల్ లభించింది. ఈ సందర్భంగా మధురవాణిని విద్యా విభాగాధిపతి ఆచార్య టి.షారోన్ రాజు, ఆచార్య నాగరాజ కుమారి తదితరులు అభినందించారు.

# విజయభాను సంపాదకీయం

## మూడవ దశ ముప్పుపై వెలువడుతున్న సంకేతాలు

కోవిడ్ రెండవ దశ విపత్తు నుండి ఇంకా బయటపడనైనా లేదు అప్పుడే మూడవ దశ ముప్పుపై వెలువడుతున్న సంకేతాలు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. ఒలింపిక్స్ నిర్వహిస్తున్న జపాన్‌లో కొన్ని ప్రాంతాల్లో వైరస్ కేసులు పెరుగుతుండటంతో అక్కడ హెల్త్ ఎమర్జెన్సీ విధించారు. అమెరికాలో 50 శాతం ప్రజల్లో వ్యాక్సినేషన్ జరిగాక కూడా కరోనా వ్యాప్తి కొనసాగుతోంది. బ్రిటన్‌ను డెల్టా రకం వైరస్ భయపెడుతోంది. చైనాలో సదరు వేరియంట్ కనిపించగా కట్టడి చర్యలు ముమ్మరమయ్యాయి. మధ్య, దక్షిణా ఆసియా, యూరప్ సహా 132 దేశాల్లో డెల్టా కేసుల పెరుగుదల థర్డ్‌వేవ్‌కు హెచ్చరికగా నిపుణులు చెబుతున్నారు. మన దేశం అందుకు మినహాయింపేమీ కాదు. జనాల కదలికలపై ఆంక్షలు సడలించిన దరిమిలా, తగ్గినట్లే తగ్గిన పాజిటివ్ కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. ప్రతి రోజూ 50 వేల వరకు కొత్త కేసులు బయట పడుతున్నాయి. ఆరొందల వరకు మరణాలు సంభవిస్తున్నాయి. పది రాష్ట్రాల్లో క్రమేపి పెరుగుతున్న కేసులు ఆందోళన కలిగిస్తున్నాయని, 46 జిల్లాల్లో పది శాతానికిపైన పాజిటివిటీ రేటు కొనసాగుతోందని కేంద్ర ఆరోగ్యశాఖ రెండ్రోజుల క్రితం వెల్లడించింది. చికెన్‌పాక్స్ అంతటి వేగంతో వ్యాప్తి చెందుతున్న ప్రాణాంతక వేరియంట్లను కట్టడి చేయకపోతే మహా ఉపద్రవం తప్పదని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌ఒ) కుండబద్దలు కొట్టిన దరిమిలా డెల్టా వేరియంట్‌కు పుట్టినిల్లయిన భారత్‌లో ఆందోళన అధికమైంది.

మూడవ దశ ప్రమాద ఘంటికలను భారత ప్రభుత్వం లక్ష్య పెట్టడంలేదనడానికి దాని ప్రవర్తనే నిదర్శనం. కేసులు పదుల సంఖ్యలో ఉన్న తొలి దశ మొదట్లో తెగ ప్రచార హడావిడి చేసిన మోడీ ప్రభుత్వం రెండవ దశ ముంచుకొస్తోందన్న హెచ్చరికలను ఖాతరు చేయలేదు సరికదా అప్పటి ఆరోగ్య మంత్రి అయితే కరోనా ఆట ముగిసిందని ప్రకటించి అప్రమత్తపు చర్యలను గాలికొదిలేశారు. పర్యవసాన దుష్పరిణామాలను దేశం ఎంతగా చవి చూసిందో తెలిసిందే. సెకెండ్‌వేవ్‌లో రోజుకు నాలుగు లక్షల కేసులు, నాలుగు వేల మరణాలతో జనం హతాశులయ్యారు. ఆక్సిజన్ అందక, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సౌకర్యాల్లేక, కార్పొరేట్ దోపిడీ వలన లక్షల ప్రాణాలు ఆపదలో పడ్డాయి. దేశ వ్యాప్తంగా మొత్తం వ్యాధి బాధితులు మూడు కోట్లను, మృతులు 4 లక్షలను మించిపోవడం ప్రభుత్వంలో సన్నద్ధత లేకపోయిన ఫలితం. ఇంతటి ఘోర విపత్తు అనుభవం ముందుంచుకొని కూడా భారీ ముప్పుగా అంచనా వేస్తున్న థర్డ్ వేవ్‌ను నిరోధించి ప్రజల ప్రాణాలను కాపాడే విషయంలో మోడీ సర్కారు తన పాత ధోరణినే కొనసాగిస్తోంది.

వైరస్ కట్టడికి ఏకైక మార్గం వ్యాక్సినేషనేనని డబ్ల్యుహెచ్‌ఒ, ఐసిఎంఆర్, ఎయిమ్స్, సహా పలు సంస్థలు, నిపుణులు నొక్కి చెబుతున్నారు. కార్పొరేట్లకు ఊడిగం చేసే రంధిలో ఉన్న మోడీ ప్రభుత్వం ప్రజలను కోవిడ్ నుండి రక్షించే వ్యాక్సినేషన్‌ను చేపట్టడంలో మీన మేషాలు లెక్కిస్తోంది. జనవరి 16న వ్యాక్సినేషన్ ప్రారంభం కాగా ఆరున్నర మాసాల్లో 10.83 శాతం మందికే రెండు డోసుల టీకా అందింది. దేశంలో 94 కోట్ల వయోజనులున్నారనగా పూర్తి స్థాయిలో 9 కోట్ల మందికే వ్యాక్సిన్ అందింది. ఈ ఏడాది డిసెంబర్ 31 కల్లా ప్రజలందరికీ వ్యాక్సిన్ అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం కనుచూపు మేరల్లో నెరవేరే పరిస్థితి కనిపించట్లేదు. రాష్ట్ర ప్రభుత్వం మెగా వ్యాక్సినేషన్ డ్రైవ్ వంటివి చేపట్టినా ఇప్పటి వరకు 57 లక్షల మందికే అంటే 13 శాతం మందికే రెండు డోసుల టీకా పడింది. చాలా మంది చెబుతున్నట్లు కరోనా మూడోవేవ్‌లో చిన్న పిల్లలు ప్రభావితం అయితే వారికి వైద్యం అందించడానికి మన ప్రభుత్వ ఆస్పత్రుల్లో పిల్లల వైద్య నిపుణులు, వెంటిలేటర్లు, ఇతర మౌలిక వసతులు తగినంత లేవు. ప్రభుత్వం నిర్దిష్ట చర్యలు చేపట్టాలి. ఇప్పటికే ఆంక్షలతో ప్రజల జీవనోపాధి ఘోరంగా దెబ్బతింది. నిరుద్యోగం పెరుగుతోంది. ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నమైంది. ఈ పర్యవసానాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే బాధ్యత.

## రేడియో సిటీ ఐకాన్ అవార్డును అందించిన నగర మేయర్




విశాఖపట్నం :- విశాఖ లోని వివిధ వ్యాపార సంస్థలకు చెందిన వారికి శ్రోతలతో కాంటెస్ట్ నిర్వహించి వచ్చిన ఓట్ల ఆధారంగా రేడియో సిటీ ఐకాన్ అవార్డును నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అందించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ త్వరలో పరిపాలనా రాజధాని కాబోతున్న విశాఖను, అభివృద్ధి చేయడంలో మీరంతా తోడ్పాటు అందించాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి సుపరిపాలన లో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యాపార సంస్థల ప్రతినిధులు మేయర్ ఆలోచనలకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రేడియో సిటీ ఆర్.జె. బాలు కుటుంబం మరియు సిబ్బంది పాల్గొన్నారు.




## పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు



విశాఖపట్నం :- పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదని జివిఎంసి అదనపు కమిషనర్ డా. వి. సన్యాసి రావు శానిటరీ అధికారులను హెచ్చరించారు. శుక్రవారం ఆయన నాలుగవ జోన్ 30వ వార్డులోని రెల్లి వీధి, అఫీషియల్ కోలనీ, కె.జి.హెచ్. తదితర ప్రాంతాలో పర్యటించారు. ఈ సందర్భంలో అదనపు కమిషనర్ మాట్లాడుతూ వార్డులో ఎక్కడా చెత్త కనిపించకూడదని, పారిశుధ్య కార్యక్రమాలు, బయోమెట్రిక్ హాజరు అయిన వెంటనే ప్రధాన రహదారులు శుభ్రపరచిన తరువాత డోర్ టు డోర్ చెత్త సేకరించాలని, అనంతరం ప్రధాన కాలువలు, వీధి కాలువలు శుభ్రపరచాలని ఆదేశించారు. పారిశుధ్య సిబ్బంది చెత్త సేకరించే విధానాన్ని పరిశీలించి వారికి తగు సూచనలు ఇచ్చారు. బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయకుండా చూడాలని, చెత్త వేసే వారిపై నిఘావుంచి వారి వద్ద నుండి అపరాధ రుసుం వసూలు చేయాలని, పక్కాగా యూజర్ చార్జీలు వసూలు చేయాలని, చెత్త తరలించే వాహనాలను మూడు ట్రిప్పులు తిరిగేటట్లుగా చూడాలని శానిటరీ అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాదులైన మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, దోమలు ప్రబలకుండా ఉండేందుకు ఫాగింగు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్ తదితారులు పాల్గొన్నారు.

## 6,11వ తరగతులకు కేజీబీవీల్లో ప్రవేశానికి సర్టిఫికేట్లు పరిశీలన

శ్రీకాకుళం : ఈ నెల 7, 8 తేదీలలో సర్టిఫికేట్లు పరిశీలన చేయించుకొనవలసినదిగా సమగ్ర శిక్షా అదనపు పథక సమన్వయ కర్త డా. ఎన్. తిరుమల చైతన్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

32 కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల (కే.జీ.బి.వి.)ల్లో 2021-22 విద్యా సంవత్సరంనకు 6, 11 తరగతుల్లో ప్రవేశం కోసం ఆన్ లైన్ ద్వారా దరఖాస్తుల చేసుకున్న వారు సర్టిఫికేట్లు తీసుకొని ధరఖాస్తు చేసుకున్న కస్తూరిభా గాంధీ బాలిక విద్యాలయములకు ఆగష్టు 7 మరియు 8 తేదీలలో వెళ్లి సర్టిఫికేట్ పరిశీలన చేయించుకొనవలసినదిగా ఆ ప్రకనలో కోరారు.

## కవి సమయం

### మంచి మాట

మంచి మాట మహాత్ముల లక్షణం
మంచిగా మాట్లాడు, ప్రేమతో మాట్లాడు
సహృదయంతో, ఓదార్పునిస్తూ మాట్లాడు
చల్లని వెన్నెలలా
స్వాంతన కలిగించే మందులా
గిలిగింతలు పెట్టి తొలకరి జల్లులా
ప్రేమగా, ఆనందంగా
పరులకు సంతోషానిచ్చే విధంగా
మన పలుకులు వుండాలి
పదునైన ఆయుధంతో
తుట్లు పొడిచేలా వచ్చే మాటలు
వినాశ హేతువు, విధ్వంస కారకం

...కవితా రచన
సి.ప్రతాప్

## పంచాంగం

మాసం : ఆషాడ; తిథి : చతుర్ధశి రా.6.15; పునర్వసు ఉ.8.18; వ.సా.4.46 ల 6.27.

శనివారం 07-08-2021

**మేషం :** పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన చెందుతారు. విద్యార్ధులకు ప్రింటింగ్ రంగాలవారికి సదా వకాశాలు లభిస్తాయి. కాంట్రాక్టర్లకు నూతన టెండర్ల విషయంలో పునరాలోచన అవసరం. బంధువులను కలుసుకుంటారు.

**వృషభం:** కోర్టు వాదోపవాదాల్లో ప్లీడర్లకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగస్తులు, ఒత్తిళ్ళు, ఆకర్షణలకు దూరంగా ఉండటం అన్నివిధాలా క్షేమదాయకం. మీ శ్రీమతి సూటిపోటి మాటలు అసహనం కలిగిస్తాయి. దైవ సేవా కార్యాక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. అనుకోకుండా నిరుద్యోగుల యత్నాలు ఒక కొలిక్కి రాగలవు.

**మిధునం** :బ్యాంకు వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. వీలైనంతవరకు మీ పనులు మీరే చూసుకోవటం ఉత్తమం. ఆదాయాన్ని కన్నా ఖర్చులు అధికంగా ఉంటుంది. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచురణలో పునారాలోచన మంచిది. విద్యార్థినులకు ఒత్తిడి ఆందోళనలు ఎదుర్కొంటారు.

**కర్కాటకం**:వ్యాపారవేత్తలు ప్రస్తుత పరిస్థితిని కొనసాగ నివ్వడం మంచిది. ప్రముఖులను కలుసుకుంటారు. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. ప్రింటింగ్ రంగాలవారికి సదవకాశాలు లభిస్తాయి. మీ సంతానం మొండివైఖరి మీకెంతో చికాకు కలిగిస్తుంది. హామీలు చెక్కుల జారీల్లో ఏకాగ్రత వహించండి.

**సింహం** :విద్యార్ధులు తోటి విద్యార్ధులతో విందులు, వేడుకలలో పాల్గొంటారు. అవసరానికి సరిపడ ధనం సమకూరుట వల్ల ఆర్థిక ఇబ్బంది అంటూ ఏదీ ఉండదు. మీ అవసరాలకు కావలసిన ధనం సమయానికి సర్దుబాటు అవుతుంది. ప్రైవేట్ ఫైనాన్సు సంస్థలో పొదుపు చేయటం మంచిది కాదని గమనించండి.

**కన్య** : పెద్దల జోక్యంతో అనుకోకుండా ఒక సమస్య సానుకూలమవుతుంది. పంతాలకు పోకుండా బంధువులతో ఆదరంగా మెలగండి. బంధుమిత్రుల కలయికతో ఉత్సాహం చోటుచేసుకుంటుంది. దంపతుల మధ్య మనస్పర్థలు తలెత్తుతాయి. స్త్రీలకు షాపింగ్ విషయాలలో అపరిచిత వ్యక్తులపట్ల మెళకువ అవసరం.

**తుల** : ఆత్మీయుల నుంచి అందిన ఆహ్వానం మిమ్ములను ఇరకాటానికి గురిచేస్తుంది. విలాసవస్తువులు అమర్చుకోవాలనే స్త్రీల కోరికలు నెరవేరుతాయి. చేతి వృత్తులు, చిరు వ్యాపారులకు అన్నివిధాలా కలిసివస్తుంది. ప్రయాణాలలో ఇబ్బందులు తలెత్తుతాయి. నిరుద్యోగలకు రాతపరీక్షలు, ఇంటర్వ్యూలు సత్ఫలితాలనిస్తాయి.

**వృశ్చికం** : పాత మిత్రులను కలిసి వారికి శుభాకాంక్షలు అందజేస్తారు. నూతన పరిచయాలు ఉత్సాహాన్నిస్తాయి. ఉద్యోగస్తులకు పైఅధికారుల నుంచి మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. నూతన వస్త్రాప్తి ప్రముఖుల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది. రుణ విముక్తులు కావడంతో మానసికంగా కుదుటపడతారు.

**ధనుస్సు** :రాజకీయ నాయకులు పార్టీ సభ్యులతో కలిసి విందు, వినోదాలలో పాల్గొంటారు. సంఘంలో మీ స్థాయి పెరుగును. పెద్దల ఆరోగ్యం కుదుటపడుతుంది. వ్యాపారరీత్యా దూరప్రయాణాలు చేస్తారు. బంధుమిత్రులకు, ప్రముఖులకు శుభాకాంక్షలు అందజేస్తారు. టెక్నికల్, ఎలక్ట్రానిక్, కంప్యూటర్, రంగాల్లో వారికి ఒత్తిడి తప్పదు.


**మకరం** :ఆర్థికంగా ఎదగాలనే మీ ఆశయం నిదానంగా ఫలిస్తుంది. కుటుంబీకులతో కలిసి విందులు, వినోదాలు, సమావేశాలు ఉల్లాసంగా కలిగిస్తాయి. దైవ, పుణ్య, సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తి కనబరుస్తారు. నూతన వస్తువులను కొనుగోలు చేస్తారు. విద్యార్థులు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేస్తారు. ధనం చేతిలో నిలబడటం కష్టమే.

**కుంభం** : విద్యార్థులకు హడావుడి, తొందరపాటు తగదు. వస్త్ర, బంగారం, వెండి, లోహ వ్యాపారస్తులకు సంతృప్తి కానవస్తుంది. విందు, వేడుకలలో చురుకుగా పాల్గొని అందరిని ఆకర్షిస్తారు. కళ, క్రీడా, సాంకేతిక రంగాలవారికి ప్రోత్సాహకరం. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు, రాత పరీక్షలలో మెళకువ, ఏకాగ్రత అవసరం.

**మీనం** : విందులలో పరిమితి పాటించండి. వాహనం ఇతరులకు ఇచ్చిఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉపాధ్యాయులు పైఅధికారులతో సంభాషించి

# సౌరాష్ట్రే సోమనాథంచ..





పరమశివుని ద్వాదశ జ్యోతిర్లింగాలలో ప్రథమస్థానంలో వున్న సోమనాథక్షేత్రం గుజరాత్‌లో వుంది. లయకారకుడు జ్యోతిర్లింగ ఆకారంలో భక్తులకు యుగయుగాల నుంచి దర్శనమిస్తూ అభయమిస్తున్నారు. అనేక దండయాత్రలకు గురైనప్పటికీ తిరిగి పునర్ నిర్మితమైన క్షేత్రమది. సిరిసంపదలతో వున్న ఈ క్షేత్రంపైకి అనేక మంది విదేశీపాలకులు దండయాత్రలు చేశారు. చంద్రునికి శాపవిముక్తి జరిగిన క్షేత్రం కాబట్టే సోమనాథక్షేత్రంగా పేరొం దింది. దక్షప్రజాపతి తన 27 కుమార్తెలను చంద్రునికిచ్చి వివాహం చేశాడు. అయితే చంద్రుడు రోహిణితో మాత్రమే సఖ్యంగా వున్నాడని మిగిలిన భార్యలు తమ తండ్రైన దక్షప్రజాపతికి ఫిర్యాదు చేశారు. దీంతో ఆగ్రహం చెందిన ఆయన చంద్రుడు క్షయవ్యాధితో బాధపడాలని శాపమిచ్చాడు. దీంతో భూలోకంపై వచ్చిన చంద్రుడు ప్రస్తుత క్షేత్రమున్న ప్రాంతంలో శివ విగ్రహాన్ని ప్రతిష్టించి తపస్సు చేశాడు. తపస్సుకు మెచ్చిన పరమేశ్వరుడు ప్రత్యక్షమై శాపం నుంచి విముక్తి కలిగించాడు. 27 సతీమణులను సరిసమానంగా చూసుకోవాలని చంద్రునికి హితవు పలికాడు. చంద్రునికి శాపవిముక్తి జరిగిన ప్రదేశం కాబట్టి సోమనాథక్షేత్రంగా పేరొచ్చింది.

చంద్రుడికి ఈ క్షేత్రంలో శాపవిముక్తి కలిగింది. దీంతో ఆయన పరమానందభరితుడై బంగా రంతో ఆలయం నిర్మించినట్టు తెలుస్తోంది. అనంతరం రావణా సురుడు వెండితో ఆలయాన్ని నిర్మించగా, ద్వాపరయుగంలో శ్రీకృష్ణుడు చందనపు చెక్కలతో నూతన ఆలయాన్ని నిర్మించినట్టు పురాణాలు పేర్కొం టున్నాయి. శివపురాణం, నంది పురాణంలో పరమేశ్వ రుడు ఇలా పేర్కొంటాడు. 'అన్ని చోట్ల నేనుంటాను. పన్నెండు ప్రదేశాల్లో మాత్రం మరింత ప్రభావ వంతంగా వుంటాను' ఈ పన్నెండు ప్రదేశాలనే ద్వాదశ జ్యోతిర్లింగాలు అని పిలుస్తారు. సాక్షాత్తు ఆ లయకారకుడు ప్రత్యక్షంగా ఈ క్షేత్రాల్లో కొలువ్కెవున్నాడు. అందుకనే ఈ క్షేత్రాలు పరమపవిత్రమైనవి. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో గుజరాత్‌లోని సోమనాథ ఆలయం మొదటిది. అందుకనే ఇది మహిమాన్విత క్షేత్రమైంది. సోమనాథ క్షేత్రంలో భారీ సంపద వుండటంతో అనేకసార్లు దండ యాత్రలకు గురైంది. క్రీ.శ. 1024లో గజనీ పాలకుడ్కెన మహమ్మద్ చేసిన దండయాత్రలో ఆలయం తీవ్ర నష్టానికి గురైంది. ఆ సమయం లోనే ఆలయం నుంచి ఎక్కువ సంపదను గజనీకి తరలించినట్టు చారిత్రక గ్రంథాలు వెల్లడిస్తున్నాయి. అనంతరం స్థానిక పాలకులు తిరిగి నిర్మించారు. దిల్లీ పాలకుడ్కెన అల్లావుద్దీన్ ఖిల్జీ, మొగల్ చక్రవర్తి ఔరంగజేబ్ పాలనలోనూ ఆలయంపై దాడులు జరిగాయి. జునాగఢ్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన తరువాత ఉక్కుమనిషి, భారతదేశ ప్రథమ హోంమంత్రి వల్లభాయ్‌పటేల్ ఆలయాన్ని సందర్శించి పునర్ నిర్మాణానికి ఆదేశాలిచ్చారు. 1951లో నూతన ఆలయ నిర్మాణం పూర్తయింది. భారత దేశ రాష్ట్రపతి బాబురాజేంద్రప్రసాద్ ఆలయాన్ని ప్రారం భించారు.

ఆలయాన్ని తిరిగి నిర్మించేందుకు నిధుల సేకరణ చేయకుండా కేవలం భక్తులు ఇచ్చిన విరాళాలతో నిర్మించడం విశేషం.

యుగయుగాలుగా భక్తుల కోసం కొలువ్కెవున్న సోమనాథమూర్తి తన దివ్యశక్తితో అందరిని ఆశీర్వదిస్తుంటారు.

**సౌరాష్ట్రే సోమనాథంచ...**

ద్వాదశ జ్యోతిర్లింగ దర్శనాల్లో మొదటి లింగం సోమనాథ్‌లో వుంది. ఈ పట్టణాన్ని ప్రభాస్ పటాన్ అనికూడా పిలుస్తారు.

# గాజువాక బీజేపీ కోర్ కమిటీ సమావేశం



గాజువాక : పాత కర్నవానిపాలెం లో గల గాజువాక నియోజకవర్గ బీజేపీ పార్టీ కార్యాలయంలో కోర్ కమిటీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావు అధ్యక్షతన జిల్లా ప్రదాన కార్యదర్శి పాలిమేర శ్రీనివాసరావు ముఖ్య అతిదిగా పాల్గొని నియోజకవర్గంలో గల 20 వార్డుల సరిహద్దులను బట్టి ప్రతి రెండు లేద మూడు వార్డులను ఒక మండలంగా విభజించి పార్టీ పెద్దలకు సమర్పిస్తామని చెప్పారు. గాజువాకలో మొత్తం 9 మండలాలు విభజించి ప్రతిపాదన పార్టీ పెద్దలకు పంపుతామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో నాయకులు గోలి శంకరరావు,శశిదరన్ పిల్లై ,కృష్ణంరాజు ,సిరసపల్లి నూకరాజు,నాగేంద్ర, వర్రి లలిత,నాగేశ్వర రావు, డా.శేషుప్రసాద్, భువనేశ్వరి,రోహిణి, తులసీదాస్ పాల్గొన్నారు.

# సేవ్ ఇండియాను జయప్రదం చేయాలి




అచ్యుతాపురం : కేంద్రం ప్రభుత్వం రైతు , కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేపట్టే 'సేవ్ ఇండియా' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగలి రాము పిలుపునిచ్చారు. ఈ నెల 9 న తహశీల్దార్ కార్యలయం వద్ద చేపట్టే నిరసనలో ప్రజలంతా పాల్గొనాలని శుక్రవారం ఆయన మండలంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్య క్రమంలో రైతు సంఘం కార్యదర్శి కె అప్పారావు, సిఐటియు మండల కార్యదర్శి కూండ్రపు సోమునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# 35వ వార్డు సచివాలయం లో కోవిడ్-19 వాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్



విశాఖపట్నం : గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి ఉత్తరాంధ్ర అభివృద్ధి ప్రాధాత పెద్దలు రాజ్య సభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి, జివియంసి నగర మేయర్ గోలగాని హరి వెంకట కుమారి, జివియంసి కమిషనర్ ఆదేశాలు మేరకు శుక్రవారం కోవిదు 19 వాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్ 35 వ వార్డు సచివాలయం లో జరిగింది. ఈ కార్యక్రమంలో 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు ప్రజలకు అందరికి అవగాహన కల్పించి ఉదయం 10.30 గంటలకు వార్డు లో ప్రజలు కి జాగ్రత్తగా ఉండాలని, సామాజిక భౌతిక దూరం పాటించాలని, తప్పనిసరిగా మాస్క్ ధరించాలని, చేతులు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, రాబోయే వర్షాకాలం లో వచ్చే సీజన్ రోగాలకు ప్రజలకు చుట్టుపక్కల వాతావరణం చాలా పరిశుభ్రంగా ఉంచాలని, ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో...

4 జోన్ కమిషనర్ బి.వి.రమణ, 35వవార్డు జివి యంసి సచి వాలయ సిబ్బంది, వైయస్ఆర్‌సీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ భారత్ కింద ఎన్ని మరుగుదొడ్లు మంజూరయ్యాయో వివరాలు ఇవ్వండి

### కొయ్యూరు బిజెపి మండలాధ్యక్షులు మురుకుర్తి అప్పలరాజు



మాట్లాడుతున్న బిజెపి పార్టీ అధ్యక్షులు మురుకుర్తి అప్పలరాజు

కొయ్యూరు : కొయ్యూరు మండలంలో గల 33 పంచాయతీల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలలో స్వచ్ఛభారత్‌లో భాగంగా ఎన్ని మరుగుదొడ్లు మంజూరు అయ్యాయో తెలియజేయాలని బిజెపి మండల అధ్యక్షులు మురుకుర్తి అప్పలరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఎన్ని మరుగుదొడ్లు పూర్తి అయ్యాయని, వాటికి ఎంత ప్రభుత్వ సొమ్ము బట్వాడా చేశారన్నారు. ఎన్ని మరుగుదొడ్లు పూర్తి కానప్పటికి నిధులు మంజూరు చేశారన్నారు. ఎన్ని మరుగుదొడ్లు పెండింగ్‌లో ఉన్నాయి, కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన సొమ్ము ఎంత ఖర్చు పెట్టారు, ఎంత సొమ్ము మిగిలి ఉందనే విషయాలపై గత నాలుగు నెలల నుండి పదేపదే మండల అభివృద్ధి అధికారికి ప్రశ్నించినప్పటికీ ఇప్పటి వరకు ఎటువంటి సమాధానం ఇవ్వలేదన్నారు. దీన్ని బట్టి కేంద్ర ప్రభుత్వ నిధులు వినియోగం ఏ విధంగా ఉందో ప్రజలు అర్థం చేసుకోగల రన్నారు. ఇప్పటికైనా అడిగిన సమాచారం ఇవ్వా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చ ప్రధాన కార్యదర్శి అరిమెల రాజు, కొయ్యూరుమంగతల్లి, రామ సన్యాసిరావు పాల్గొన్నారు.

## సంగివలస, వలందపేట ప్రాంతాల్లో ప్రాథమికోన్నత పాఠశాల ఏర్పాటు చేయాలి



భీమునిపట్నం : జీవిఎంసి 2వ వార్డు లో మున్సిపల్ హై స్కూల్ ను ఏర్పాటు చేయాలని, 2వ వార్డు పరిధిలో ప్రాధమిక పాఠశాలలు 5 ఉన్నాయి. కానీ దగ్గర్లో మున్సిపల్ హై స్కూల్ లేని కారణంగా 5వ తరగతి తర్వాత చాలా మంది సుమారు 2కిలో మీటర్లు దూరంగా ఉన్న చిట్టివలస మరియు సంతపేట ఉన్నత పాఠశాల కి వెళ్లలేక చదువులు మానుకుంటు న్నారని స్థానికంగా ఉన్న సంగివలస, వలందపేట ప్రాంతాల్లో ప్రాధమికోన్నత పాఠశాల ఏర్పాటు చేస్తే విద్యార్థులకి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని బీజేపీ 2వ డివిజన్ అధ్యక్షురాలు శీరపు రామలక్ష్మి అన్నారు.

## కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కందుల, విల్లూరి సాదిక్‌లు



విశాఖపట్నం : జిల్లా కలెక్టర్ గా భాద్యతలు చేపట్టిన కలెక్టర్ ఏ మల్లి కార్జున ను జీవీఎంసీ కార్పొరేటర్లు కందుల నాగరాజు, విల్లూరి భాస్కర రావు, మహమ్మద్ సాదిక్ లు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో ఆయనను కలిసిపుష్పగుచ్ఛమిచ్చి, శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కు తమ వార్డుల ప్రత్యేకతను, వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు.

## శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం

### అభివృద్ధి కార్యక్రమములకు రూ.10,100/- చెక్కు అందజేత



విశాఖపట్నం : బొడ్డేడ సీతం నాయుడు బక్కన్నపాలెం విశాఖపట్నం వాస్తవ్యులు శుక్రవారం శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం అభివృద్ధి కార్యక్రమములకు చెక్కు రూపంలో రూ 10,100/-లును కార్యనిర్వాహణాధికారి వి.రాంబాబు మరియు సహాయ ఇంజనీరు కెఎస్ఎన్.మూర్తి వారి ద్వారా అందజేయడం జరిగినది.

## సమస్యలు పరిష్కారానికే కృషి - సర్పంచ్, ఉప సర్పంచ్



పరవాడ : మండల కేంద్రమైన పరవాడలో సమస్యలు పరిష్కారానికే కృషిచేస్తామనీ పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు ఉపసర్పంచ్ బండారు రామారావు తెలిపారు. పరవాడ బిసి కాలనీలో సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, ఉపసర్పంచ్ బండారు రామారావు పర్యటించి కాలనీ మౌలిక సదుపాయాలను పరిశీలించి, కరోన థర్డ్ వే ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా కాలనీ ప్రజలతో ముచ్చటించి ప్రధాన రహదారి ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కలను, తొలగించి, డ్రైనేజీ వ్యవస్థను గ్రామంలో, అన్ని కాలనీ లో, సినిమాహాలు జంక్షన్ వద్ద బాగు చేయాలని, పారిశుద్ధ్య సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రొంగలి అప్పారావు, రెడ్డి గోదాం నాయుడు, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## గొలుగొండ మండలంలో మళ్లీ కరోనా కలకలం

గొలుగొండ : గొలుగొండ మండలంలో మళ్లీ కరోనా కేసులు కలకలం సృష్టించాయి. సాలికమల్లవరం గ్రామంలో 6 కేసులు నమోదు కాగా కొత్త ఎల్లవరం గ్రామంలో 3 కేసు నమోదయ్యాయి. గైరంపేట లో 2, జీ.కొత్తూరులో ఒక కేసు నమోదైందని గొలుగొండ పిహెచ్‌సి వైద్యాధికారి శ్యామ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ మళ్ళీ జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉదన్నారు. కసుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోందని, ప్రతి ఒక్కరు వ్యాక్సిన్ వేసుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

# ఎన్టీపీసీ సేవలు అభినందనీయం

### స్థానిక శాసనసభ్యులు అన్నంరెడ్డి అధీప్‌రాజ్




పరవాడ : ఎన్టీపిసి సేవలు అభినందనీయమనీ పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ తెలిపారు.జివిఎమ్ సి 77 వ వార్డు పిట్టవానిపాలెం లో ఎన్టీపీసీ వారి సౌజన్యం తో 12 లక్షల రూపాయలు సియస్ అర్ నిధులతో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ కేంద్రం ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెందుర్తి శాసనసభ్యులు అన్నం రెడ్డి అదీప్ రాజ్ హజరై అయన చేతులు మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అదీప్ రాజ్ మాట్లడుతూ ఎన్టీపిసి సేవలును కొనియాడారు.

అనంతరం తల్లి పాలు వారోత్సవలు లో బాగంగా గర్భిణీ స్త్రీలకు పౌష్ఠిక ఆహారం కిట్స్ ను అందచేశారు.ఈ కార్యక్రమంలో 77వ వార్డు కార్పొరేటర్ బట్టు సూర్య కుమారి, ఎన్టీపీసీ జిజిఎమ్ దివాకర్ కౌశిక్, ఎజిఎమ్ హెచ్ అర్ ప్రేమ్ చంద్,సియస్ అర్ డిప్యూటీ మేనేజర్ ప్రకాష్ రావు, శివ ,ఎంపీ రెడ్డి,దావూద్,సంజీవ్ రెడ్డి, అప్పల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువ న్యాయవాది జెసి రామకృష్ణ లా చాంబర్స్ ప్రారంభ కార్యక్రమం

### ముఖ్య అతిథిగా హాజరైన బార్ కౌన్సిల్ నెంబర్ బైపా అరుణ్ కుమార్‌కి ఘన సన్మానం



విశాఖపట్నం : యలమంచిలి మండలం కొత్తూరు గ్రామంలో లో యువ న్యాయవాది జెసి రామకృష్ణ లా చాంబర్స్ ఓపెనింగ్ శుక్రవారం కొత్తూరు లో జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బార్ కౌన్సిల్ నెంబర్ బైపా అరుణ్ కుమార్ హాజరై నారు. 53వవార్డ్ కార్పొరేటర్ శశికళ, ఎస్సీ ఎస్టీ న్యాయవాదులు సంఘం ప్రెసిడెంట్ వి.చిన్నా రావు, డాక్టర్ బోసు బాబు, తుమ్మపాల గ్రామ సర్పంచ్, తట్ట పెంటయ్య నాయుడు పాల్గొని బార్ కౌన్సిల్ నెంబర్ బైపా అరుణ్ కుమార్‌ని సన్మానించారు.

# మర్యాదపూర్వక కలయిక

- అవుతు శ్రీశైలజా రెడ్డికి బొడ్డు దంపతుల అభినందనలు
- డిప్యూటి మేయర్ నగరాన్ని అభివృద్ధి పథంలో ఉంచాలి
- ఏపీ నాగవంశం కార్పొరేషన్ ఛైర్ పర్సన్ అప్పలకొండమ్మ



విజయవాడ : నగరాభివృద్ధికి సీనియర్ల సలహాలు, సూచనలు చక్కటి ప్రణాళికలను రూపొందించేందుకు ఎంతగానో దోహదపడతాయని వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొడ్డు అప్పల నాయుడు పేర్కొన్నారు. వీఎంసీ రెండో డిప్యూటీ మేయర్ గా ఎన్నికై పదవీ బాధ్యతలను స్వీకరించిన అవుతు శ్రీశైలజా రెడ్డిని శుక్రవారం ఏపీ నాగవంశం కార్పొరేషన్ ఛైర్మన్ దంపతులు బొడ్డు అప్పల కొండమ్మ, అప్పల నాయుడులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఆమెకు పుష్పగుచ్ఛాన్ని అందించి దుశ్శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఛైర్ పర్సన్ బొడ్డు అప్పల కొండమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్ని రంగాలలో మహిళలకు పెద్దపీట వేస్తున్నారని, అ అవకాశాన్ని మనం సమర్ధవంతంగా ఉపయోగించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.

గత అను భవంతో విజయవాడ నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు నడపాలని ఆమె డిప్యూటీ మేయర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొ రేషన్ డైరెక్టర్లు ఎర్నంటి సుజాత, కాళ్ల ఆదినారాయణ తదితరులున్నారు.

## ఆర్ఎంపి డాక్టర్ నాగేంద్రను పరామర్శించిన శివప్రసాద్



మాట్లాడుతున్న శివప్రసాద్

కొయ్యూరు : ఆర్ఎంపి డాక్టర్ నాగేంద్రను నేను సైతం చారిటబుల్ ట్రస్ట్ పౌండేషన్ వ్యవస్థాపకులు శివప్రసాద్ నాగేంద్ర పరామర్శించారు. నాగేంద్ర ఆరోగ్య పరిస్థితిపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. గిరిజన ప్రాంతంలో ఎన్నో ప్రాణాలను నిలబెట్టిన వైద్యుడు నాగేంద్రకు అనారోగ్యం పాలవడం చాలా బాధాకరమన్నారు. ఏజెన్సీలో మెరుగైన వైద్యం కోసం, ఈ చుట్టూ పక్కల ప్రాంతాల ప్రజలు ఎక్కువగా ఆర్ఎంపి వైద్యుడు నాగేంద్ర దగ్గరకు వచ్చి వైద్యం పొందే వారు అన్నారు. ఏదేమైనప్పటికీ మెరుగైన వైద్యం కోసం అన్ని విధాల ఆదుకుంటామని శివ ప్రసాద్ తెలిపారు.. కాకినాడలో ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్న నాగేంద్ర దగ్గరకు స్వయంగా తానే వెళ్లి అక్కడ వైద్య అధికారులతో మాట్లాడినందుకు. కొయ్యూరు మండలంలో ఆయన అభిమానులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

### కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా

# ఉద్యమాలను ఉధృతం చేయాలి

గాజువాక : విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారంతో 176 వ రోజుకు చేరుకున్నాయి. వీరిని ఉద్దేశించి విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కో కన్వీనర్ కె. సత్యనారాయణ రావు, వరసాల శ్రీనివాస్,కె గంగాధర్, శ్రీనివాసరాజు, పరంధామయ్య, రామకృష్ణలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికే స్టీల్ కార్మికవర్గం ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద రెండు రోజులు దీక్షలు నిర్వహించామని దానిలో వివిధ రాజకీయ పక్షాల నాయకులు సంఘీభావం తెలియజేశారన్నారు. జూలై 22 నుంచి కర్షకులు తమ నిరసనగా సమాంతర పార్లమెంట్ నిర్వహిస్తున్నారని వారు వివరించారు. మోడీ ప్రభుత్వం పార్లమెంటు సభ్యుల హక్కైన ప్రశ్నోత్తరాలను కూడా రద్దు చేస్తూ తన నిరంకుశ వైఖరిని ప్రదర్శిస్తోందని వివరించారు. ఈ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సంఘటితంగా ఉద్యమాలను ఉధృతం చేయాలన్నారు. ఈ ఉద్యమాన్ని దేశ భక్తి ఉద్యమం గా మలచి మన పోరాటానికి మద్దతుగా ప్రజలకు వివరించడంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని వారు పిలుపు నిచ్చారు. ఈ దీక్షా శిబిరంలో సీఎెమ్, సీఎంఇ, టెలీకామ్, ఇటిఎల్, యాక్స్ నాయకులు కె.సత్యనారాయణ, రామ్మోహన్ రావు, సోము నాయుడు, చిన్నం నాయుడు, గుమ్మడి శ్రీను, ప్రకాష్, వాసు,ఎం ఎస్ రావు,ఎస్. సత్యనారాయణ, దుర్గాప్రసాద్, తిరుమల



రావు, మోహన్, వెంకటేశ్వరరావు, నూకరాజు, రవిచంద్ర తదితరులతోపాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

### వనదుర్గ ఆలయంలో

# ఘనంగా చండీ హోమం



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్య క్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై కొలువై యున్న వనదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం చండీ హోమము ఘనంగా నిర్వహించారు.ఉదయం 9 గం.లకు పండితులు విఘ్నేశ్వర పూజ, పుణ్యాహ వచనం, అమ్మవారికి మూల, మంత్ర జపములు,సప్తపతి పారాయణములు నిర్వహించారు.11 గం.లకు పూర్ణహుతి గావించారు.పూజా కార్యక్రమాలను చల్లపల్లి.ప్రసాద్ శర్మ, చిట్టెం.నగేష్, చిట్టెం.వాసు, కూచిభట్ల.ప్రసాద్ మరియు వేదపండితులు, అర్చకులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది, భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.వేద పండితుల వేద ఆశీర్వాదములు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదములు అందజేశారు.

# త్వరలో అంగన్వాడీలకు నూతన మొబైల్స్ , వేతనాలు పెంపు

### అంగన్వాడీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు జె.లలిత



విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : త్వరలో అంగన్వాడీ కార్యకర్తలకు నూతన మొబైల్స్, వేతనాల పెంపు జరిగే అవకాశాలు ఉన్నాయని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు కామ్రేడ్ జే లలిత ప్రకటించారు. విశాఖపట్నం జిల్లా నర్సీపట్నం లో శుక్రవారం కార్యకర్తలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నర్సీపట్నం లో మోకాళ్ళ నిరసన స్ఫూర్తి తో..రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు చేసిన నిరసనకు ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి స్పందించి ఐసిడిఎస్ డైరెక్టర్ కృతిక శుక్ల గారితో జాయింట్ సమావేశం ఏర్పాటు చేశారని తెలిపారు. సమావేశంలో వై ఎస్ ఆర్ ఎస్ పి యాప్, మొబైల్స్, తెలంగాణ కంటే వెయ్యి పెంచుతామని,నూతన విద్యా విధానంలో ప్రభుత్వ పాఠశాలలో అంగన్వాడీ కేంద్రాల విలీనం తదితర విషయాలు ప్రధానంగా చర్చకు వచ్చాయన్నారు. కరోనా కారణంగానే సూపర్వైజర్ పోస్టులకు సంబంధించి రాత పరీక్షలు నేటి వరకు నిర్వహించలేదని తెలిపారన్నారు. త్వరలోనే హెల్పర్లకు కార్యకర్తలకు ప్రమోషన్ విషయంలో న్యాయం జరిగేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు ఆమె అన్నారు. అర్జెంటు వెరీ అర్జెంటు మోస్ట్ అర్జెంటు అంటూ అంగన్వాడీ కార్యకర్తల వేధించే ప్రక్రియను మానుకోవాలని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. సంక్షేమ పథకాలన్నీ కార్యకర్తలకు అందేటట్లు ముఖ్యమంత్రితో మాట్లాడి తగు నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు అన్నారు. త్వరలోనే జిల్లాల వారీగా అంగన్వాడీ కార్యకర్తలను పిలిచి ప్రాజెక్టు డైరెక్టర్లు సమావేశాలు ఏర్పాటు చేసేందుకు నోట్ ఫైల్ ను పెడతామని తెలిపారన్నారు.

చనిపోయిన అంగన్వాడీ సిబ్బంది ఇళ్లల్లో ఎవరో ఒకరికి ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని కోరామన్నారు. 5 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశామన్నారు. కనీసం సమాజంలో గౌరవంగా బతికేందుకు సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని కోరామని తెలిపారు. విలేకర్ల సమావేశంలో రాష్ట్ర కోశాధికారి హెల్డా ఫ్లోరెన్స్, జిల్లా అధ్యక్షులు యమ్.అప్పలరాజు జిల్లా ఉపాధ్యక్షురాలు నవర మణి, కార్యవర్గ సభ్యులు రొంగలు సత్యవతి, చిట్టమూరి చిన్నారి, రాజేశ్వరి,యరకంపేట శ్రీదేవి, స్థానిక సిపిఐ కార్యదర్శి రుత్తల అప్పలనాయుడు(పెదబుజ్జి) తదితరులు పాల్గొన్నారు.

# 98వవార్డులో సీసీ రోడ్లు, కాలువ నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం



సింహాచలం: 98వ వార్డు సింహాచలం పైడితల్లమ్మ ఆలయం వద్ద వీధిలో సుమారు 8.5 లక్షల జీవీఎంసీ సాధారణ నిధులతో సీ సీ రోడ్డు మరియు కాలువ నిర్మాణ పనులు వార్డు కార్పొరేటర్ పీవీ నరసింహం కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో.... జీవీఎంసీ సిబ్బంది మరియు టీడీపీ వార్డు అధ్యక్షుడు పంచదార్ల శ్రీనివాస్ వార్డు ప్రధాన కార్యదర్శి బి.పైడికొండ సీనియర్ నాయకుడు సతివాడ శంకర్ రావు వార్డు ఉపాధ్యక్షుడు ఎస్ సురేష్ వార్డు తెలుగు యువత అధ్యక్షుడు గుసిడి అవినాష్ ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీవో 109 ను రద్దు చేయాలి




గాజువాక: 79 వ వార్డు పరిధి అగనంపూడి శనివాడ వేపచెట్టు జంక్షన్ వద్ద రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన 198 జీవో ను రద్దు చేయాలని, పెంచిన ఇంటి పన్నులు వెంటనే తగ్గించాలని కోరుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం వార్డు అధ్యక్ష కార్యదర్శులు ఆధ్వర్యంలో శుక్రవారం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ పాల్గొని వెంటనే 198 జీవో రద్దు చేయాలని రేపు జరగబోవు కౌన్సిల్లో కార్పొరేటర్లు అందరూ వ్యతిరేకించాలని ఇది పేదవాడి నడ్డి విరిచే లా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో 79వ వార్డ్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### సరియా జలపాతం ను

# విజిట్ చేసిన పాడేరు ఏయస్పీ






అనంతగిరి : మండలంలోని జీనబాడు పంచాయతీలో గల సరియాజలపాతం వద్ద ఈమధ్య కాలంలో టూరిస్టులు జలపాతం చూడడానికి వచ్చి జలపాతం లో దిగి మృత్యు వాత పడుచున్నారు, శుక్రవారం పాడేరు ఎయస్పీ, అరకు సిఐ అనంతగిరి యస్ ఐ గారు సరియా జలపాతం ను పరిశీలించి ఫ్లెక్సీ లు, బార్ కేటింగ్ వైర్స్ ,ప్రమాధ హెచ్చరిక బోర్డులు ,ఏర్పాటు చేయడం జరిగింది, సరియా గ్రామయూత్ వాలంటీర్లకు ఏయస్పీ గారు నగదు బహుమతి ఇవ్వడం జరిగింది..

ఈ కార్యక్రమంలో జీనబాడు సర్పంచ్, మరియు గంగు నాయుడు, సురేష్, పాల్గొన్నారు.

# షీలానగర్ హరిజన జగ్గరాజు పేట గ్రామ సచివాలయాన్ని కొనసాగించాలి

### - దళిత సంఘాలు డిమాండ్



గాజువాక: షీలానగర్ హరిజన జగ్గరాజు పేటలో ఉన్న గ్రామ సచివాలయంని కొనసాగించాలని దళిత సంఘాల నేతలు డిమాండ్ చేశారు. గ్రామ సచివాలయాన్ని తరలించి వద్దంటూ శక్రవారం ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉన్న సచివాలయాన్ని అగ్రవర్ణాలు ఉన్న ప్రాంతానికి తరలించటం దళితలను కించ పరచటమే అని ఆందోళన వ్యక్తం చేశారు.

సచివాలయం ఉన్న చోటే కొనసాగించేవరకు ఆందోళన కొనసాగిస్తామని అన్నారు. తప్పుడు సమాచారమిచ్చిన అదికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళిత నాయకులు మార్టుపూడి పరదేశి, గంగు లూరి రోజారాణి, గంట్యాడ గురు మూర్తి,ఉప్పాది సుందరరావు ఎస్సీ సెల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యవసర వస్తువుల కిట్ల పంపిణీ



గాజువాక: అక్షయపాత్ర సంస్థ చేస్తున్న సేవలు వెలకట్టలేనివని గాజువాక నియోజకవర్గ 64 వ వార్డు వైసీపీ ఇన్చార్జ్ ధర్మాల శ్రీనివాసరావు అన్నారు. అక్షయపాత్ర సంస్థ సమకూర్చిన నిత్యావసర వస్తువులు కిట్లను పేదలకు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కరోనా కష్టకాలంలో పేదలకు నిత్యం భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారని, అలాగే ఇప్పుడు అన్ని ప్రాంతాలలో పేదలను గుర్తించి నిత్యవసర వస్తువులను అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. కరోనా కష్ట కాలం లోనే కాకుండా ఎప్పటికప్పుడు సంస్థ ద్వారా పేద ప్రజలకు అండగా ఉంటూ సేవా కార్యక్రమం నిర్వహిస్తున్న అక్షయ పాత్ర సంస్థ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆ సంస్థ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు.

గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి చొరవతో నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలలో సమయంలో భోజనం ప్యాకెట్లు అందించామని, అదేవిధంగా నిత్యవసర కిట్ లను కూడా అందజేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు వైసిపి నాయకులు యువకులు మహిళలు పాల్గొన్నారు.

# రికార్డులలో ఉన్న భూమి అంతటికి నష్టపరిహారం చెల్లించాలి

### బీజేపీ కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు



అచ్యుతాపురం : రైతుల దగ్గర రికార్డులలో ఉన్న భూమి అంతటికి నష్టపరిహారం చెల్లించాలని యలమంచిలి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు డిమాండ్ చేశారు. శుక్ర వారం ఆయన రైతులతో కలిసి తంతడి గ్రామ రైతుల సమస్యలను పరిష్కరించాలని తహశీల్దార్ రాంబాయిను కోరారు. ఈ సంద ర్భంగా బిజెపి కన్వీనర్ రాజాన మాట్లాడుతూ బార్కు నిమిత్తం భూములు కొల్పోయిన రైతులకు న్యాయం చేయాలన్నారు . రైతుల రికార్డులలో ఉన్న భూమికి , నష్టపరిహారం చెల్లిస్తామన్న భూమికి తేడా వల్ల రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల దగ్గర రికార్డులలో ఉన్న భూమి అంతటికి నష్టపరిహారం వచ్చే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ యండపల్లి రాజు, దొడ్డి అప్పారావు, కృష్ణ, దుర్గినాయుడు, కృష్ణరావు పాల్గొన్నారు.

## విశాఖ పార్లమెంటరీ లీగల్ సెల్ అధ్యక్షుడిగాకరణం కృష్ణ నియామకం

### - అభినందనలు తెలిపిన పలువురు బార్ అసోసియేషన్ ప్రతినిధులు, సహచర న్యాయవాదులు






విశాఖపట్నం : విశాఖపట్నం పార్లమెంట్ వై.యస్.ఆర్.సి.పి . లీగల్ సెల్ అద్యక్ష్యుడి గా నామినేట్ అయిన కరణం కృష్ణ ను శుక్రవారం విశాఖపట్నం జిల్లా వై .యస్.ఆర్.సి.పి.లీగల్ సెల్ కోర్ కమిటీ అద్యక్ష్యులు జి .యం . రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృత్షతలు తెలియజేసారు. ఈ సందర్భంగా కరణం కృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో వైయస్ఆర్ సిపి రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షుడు ఎం. మనోహర రెడ్డికి, ఉత్తరాంధ్ర జిల్లాల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డికి, ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్‌కు, మంత్రి అవంతి శ్రీనివాసరావుకు, విశాఖపట్నం ఎం.పి. ఎం.వి.వి. సత్యనారాయణకు, విశాఖ జిల్లా ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. పార్లమెంటు పరిధిలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ఏ సమయంలోనైనా న్యాయపరమైన సలహాలు సూచనలు వారు కోరిన తక్షణమే అందించేందుకు సిద్ధంగా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు లీగల్ సెల్ న్యాయవాదులు నూతనంగా నామినేట్ అయిన కరణం కృష్ణ ని కలిసి కృత్షతలు తెలియజేసారు.

## అఖిల భారత బీసీ సమాఖ్య విశాఖ యూత్ ప్రెసిడెంట్ గా అంపోలు జగదీష్ నియామకం



విశాఖపట్నం : అఖిల భారత బీసీ సమాఖ్య విశాఖ యూత్ ప్రెసిడెంట్ గా మధురవాడ కార్పెంటర్ కాలనీకి చెందిన జె డి ఆర్ కన్స్ట్రక్షన్స్ అధినేత అంపోలు జగదీష్ ఎంపికయ్యారు. గాజువాక శ్రీకృష్ణ దేవరాయ కళ్యాణమండపంలో జరిగిన సమావేశంలో జాతీయ అధ్యక్షుడు సత్యవాడ శ్రీనివాస్ నియామకపత్రం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతూ బీసీల అభ్యున్నతికి మరింతగా కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అంపోలు జగదీష్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను విశాఖ మహానగరానికి యూత్ ప్రెసిడెంట్ గా నియమించినందుకు అఖిలభారత బీసీ సమాఖ్య జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ లతోపాటు మిగతా కార్యవర్గం అందరికీ తన కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధిలో బీసీలు కీలకమని, పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని జగదీష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉంగరాల శ్రీనివాస్, సనపల రవీంద్రభరత్, పైడి శ్రీనివాస్, ధనుంజయ్, ఉత్తరాంధ్ర జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు మహిళా విభాగం నేతలు స్థానికులు పాల్గొన్నారు

## ఆత్మీయులు, దివంగత వీ వీ రామారావు స్మృతికి సంతాపం..



విశాఖ సిటీ : విశాఖ స్టీల్ ప్లాంట్, పోర్టు మరియు జూట్ మిల్ వంటి తదితర కార్మిక సంఘాలకు అధ్యక్షులుగా సేవలందించిన వి.వి.రామారావు చిత్ర పటానికి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన గీతం విద్యా సంస్థల చైర్మన్, తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంటరీ ఇంచార్జి శ్రీ భరత్



## డీజీపీ దూరదృశ్య సమావేశం

కాకినాడ : మహిళా పోలీసుల నియామక ప్రక్రియ మరియు ఉద్యోగ నియమావళిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ గౌతమ్ సవాంగ్ దూరదృశ్య సమావేశం నిర్వహించారు.జిల్లా పోలీసు కార్యాలయం నుండి జిల్లా ఎస్పీ ఎం.రవీంద్రనాథ్ బాబు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ గౌతమ్ సవాంగ్ అధ్యక్షతన మహిళా పోలీసుల నియామక ప్రక్రియ మరియు ఉద్యోగ నియమావళిపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మహిళా పోలీసుల సుల నియామకానికి సంబంధించిన పలు అంశాలపై ఈకాన్ఫరెన్స్ నందు చర్చించడం జరిగింది.

## పేద బ్రాహ్మణ కుటుంబానికి ఆర్థిక సహాయం



శ్రీకాకుళం : పట్టణంలో నివసిస్తున్న ధాకూరు సుభద్ర అనే పేద బ్రాహ్మణ కుటుంబానికి స్థానికులు 26000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.పి ఎస్ ఎన్ ఏం హెచ్ స్కూల్ ఆవరణలో శుక్రవారం బి ఆర్ ఆర్ వంశధార ఇరిగేషన్ డీఈ హనుమంతు మన్మదరావు చేతులమీదుగా ఈ మొత్తాన్ని అందజేశారు. పేద బ్రాహ్మణ కుటుంబానికి చెందిన ధాకూరు సుభద్ర కూతురు హిమబిందు కి ఇటీవల విశాఖపట్నం అబ్బాయితో పెళ్లి సంబంధం కుదిరింది.వీరి వివాహం ఈనెల ఆగస్టు 14 న సింహాచలం దేవస్థానం లో జరగనుంది. ఈ విషయం తెలుసుకున్న ఇప్పిలి హై స్కూల్ ఉపాధ్యాయులు బొమ్మన విజయకుమార్, గురుగుబెల్లి డిల్లేశ్వరరావులు తమ స్నేహితులతో చెప్పి 26000 రూపాయలు కలెక్ట్ చేశారు.ఈ సందర్భంగా ధాకూరు సుభద్ర మాట్లాడుతూ కూతురు వివాహానికి ఆదుకున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ రిటైర్డ్ డీఈ ఎ. నారాయణరావు, డి. రామాంజనేయులు, ఎలియన్స్ క్లబ్ మిత్ర సభ్యులు రిటైర్డ్ టీచర్ శాసననపురి త్రినాథరావు,19 వ డివిజన్ ప్రతినిధి, జర్నలిస్ట్ బిర్లంగి రామమోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## సింహాద్రి నాథున్ని దర్శించుకున్న రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి





సింహాచలం: శ్రీశ్రీశ్రీ వరాహలక్ష్మీనృసింహస్వామివారిని శుక్రవారం నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి దర్శించుకున్నారు. సింహగిరి కి చేరుకున్న ఆయనకు ఈఓ సూర్యకళ సాదర స్వాగతం పలుకగా ఆయనకు ఆలయ అధికారులు దర్శన భాగ్యం, వేద పండితులు ఆశీర్వదించగా అధికారులు స్వామి వారి చిత్ర పటం ప్రసాదాలు అందజేశారు అనంతరం ఆలయంలోని శిల్పకళలు, కళ్యాణ మండపంలో ఇటీవల చేసిన అభివృద్ధిని పరిశీలించారు. అనంతరం ఈఓ ని ఆలయ అభవృద్ధి పై వివరాలు అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు.

## ఎయిర్‌పోర్టు వద్ద స్టీల్‌ప్లాంట్ ఉక్కు ఉద్యమకారుల అక్రమ అరెస్టులకు సీపీఎం ఖండన

విశాఖపట్నం : విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని, విశాఖ ఉక్కును పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ నేడు విశాఖపట్నానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వచ్చిన సందర్భంగా విశాఖ ఎయిర్‌పోర్టు వద్ద ఉక్కు వుద్యమకారులు శాంతియుతంగా నిరసన తెలియజేసారు. 78వ వార్డు కార్పోరేటర్ సిపిఎం కార్పోరేటర్ డా.బి.గంగారావు, స్టీల్‌ప్లాంట్ గుర్తింపు యూనియన్ సిఐటియు నాయకులు జె.అయోధ్యరాం, ఎన్.రామారావుల నాయకత్వంలో కేంద ఆర్థికమంత్రికి మెమోరాండం ఇవ్వడానికి వెళితే పోలీసులు నిరాకరించడంతో ఉక్కు ఉద్యమ నాయకులు నిరసనకు దిగారు. వీరిని అన్యాయంగా, అక్రమంగా పోలీసులు అరెస్టులు చేసి నిర్భంధించడాన్ని సిపిఎం గ్రేటర్ విశాఖనగర కార్యదర్శివర్గ సభ్యులు వి.యస్.పద్మనాభరాజు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండిరచారు. విశాఖపట్నానికి శుక్రవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వస్తుందనే వార్తను తెలుసుకొని స్టీల్‌ప్లాంట్ ఉద్యమ నాయకులు కలిసి వినతిపత్రం ఇవ్వడాన్ని వెళ్లినందుకు అడ్డుకోవడం నిరంకుశతత్వమన్నారు. కేంద్ర ప్రభుత్వం విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ అమ్మేయడానికి సిద్ధపడటంతో ఢల్లీ స్థాయిలో పెద్దఎత్తున ఉద్యమం చేపట్టినప్పటికీ మోడీ ప్రభుత్వం వెనక్కుదగ్గకపోవడం దుర్మార్గమన్నారు. ఎంమొఖం పెట్టుకొని విశాఖపట్నానికి వచ్చారు. ఇంకా ఏమి మిగిలి ఉన్నాయి అమ్మడానికి? కేంద్ర మంత్రులు ఎవరు వచ్చినా ఇంకా కలిసేది లేదని అడ్డుకుతీరుతామని హెచ్చరించారు.

సోము వీర్రాజు ప్రకటన దూర్మార్గం. బీజేపీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, స్టీల్ ప్లాంట్ నిర్వాసితుల ను మోసగిస్తూ ప్రకటనలు చేస్తున్నారని ఆయనేమో ఎప్పుడో అమ్మడానికి సిద్ధం చేశారని అనడం ఆంధ్ర ప్రజలను మోసగించడం మే! స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఉపసంహరించుకునే వరకు మంత్రులు ఆంధ్రాలో ఎక్కడ వచ్చినా అడ్డుకుంటామని హెచ్చరిస్తున్నాం. అక్రమంగా అరెస్టు చేసిన స్టీల్ ఉద్యమ నాయకులను తక్షణమే విడుదల చేయాలన్నారు.

## స్థానికంగా వారినే వాలంటీర్‌గా నియమించాలి




నిరాహారదీక్ష చేస్తున్న వాలంటీర్లు

కొయ్యూరు : కొయ్యూరు మండలం కొమ్మిక పంచాయతీ పరిధిలోని కొత్తతుమ్మలబంద గ్రామస్థులు శుక్రవారం కొయ్యూరు ఎంపిడిఒ కార్యాలయం వద్ద స్థానికంగా ఉన్న వ్యక్తినే వాలంటీర్‌గా నియమించాలని నిరాహారదీక్ష చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ మా క్లస్టర్ కానీ వ్యక్తిని అంటే స్థానికంగా ఉండే వ్యక్తిని వాలంటీర్‌గా నియ మించి, ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను, నిధులను మా గ్రామం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. నియమిస్తే స్థానిక వ్యక్తిని నియమించండి, లేదంటే వాలంటీర్ వ్యవస్థ మాకు వద్దని తేల్చి చెప్పారు. ఇది వరకు వాలంటీర్ ఉన్నప్పటికీ మాకు ఎటువంటి సమాచారం గానీ, ప్రభుత్వ సేవలు, పథకాలు గానీ అందటం లేదన్నారు. గతంలో రెండు నెలల కోటా బియ్యం కూడా అందలేదన్నారు. కావున స్థానికంగా ఉన్న వాలంటీర్‌నే నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం



విశాఖపట్నం : తల్లి పాల వారోత్సవాలలో భాగంగా సీడీపీవో శ్రీలత ఆదేశానుసారం సూపర్‌వైజర్ ఆర్.రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో అర్బన్-2 ప్రాజెక్టు మద్దిలపాలెం సెక్టార్‌లో గల కెఆర్ఎం కాలనీ-1 అంగన్‌వాడీ కేంద్ర పరిధిలో గల బాలింతలు, 7ఎం-24 పిల్లల గృహ సందర్శన చేసి పిల్లలకు తల్లిపాలతో పాటు అనుబంధాహారం 7వ నెల నుండి పెట్టాలని, వారికి తీసుకోవల్సిన జాగ్రత్తలు తీసుకోవాలని అంగన్‌వాడీ టీచర్ ఆర్.సుబ్బలక్ష్మి చెప్పారు.

ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ సిహెచ్ అలేఖ్య, ఎఎన్ఎం సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

### కొట్టి గుళ్ళి భాగ్యలక్ష్మి అధ్యక్షతన

## పాడేరు మండలస్థాయి కమిటీల ఎన్నిక ప్రక్రియ

పాడేరు : గౌరవ శాసన సభ్యులు, పాడేరు, కొట్టి గుళ్ళి భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన పాడేరు మండల స్థాయి కమిటీల ఎన్నిక ప్రక్రియలో....

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మెడికల్ బోర్డు సభ్యులు, డా. తమర్భ నర్సింగరావు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ట్రై కార్ చెర్మైన్ శతక బుల్లి బాబు, పాడేరు మండల వై ఎస్సార్ పార్టీ అధ్యక్షులు సుదర్శన్ , పాడేరు మండల్ ఎమ్‌పిటిసి లు, సర్పంచులు పాల్గొన్నారు. ఈ ప్రక్రియలో మహిళా కమిటీ అధ్యక్షరాలు గా గల్లంగి లక్ష్మి, ఉపాధ్యక్షరాలు గా కురూపా గంగాతల్లి మరియు కూడా సుశీల సంయుక్తంగా, బి సి కమిటీ అధ్యక్షులుగా శివరాత్రి నాగేశ్వర రావు, మైనారిటీ కమిటీ అధ్యక్షులుగా సుల్తాన్ ఎన్నికయ్యారు.

## స్థానిక సచివాలయంలో ఆధార్ వీకెవైసి, ప్రారంభ కార్యక్రమం

### అందరూ సద్వినియోగం చేసుకోవాలి : తహసీల్దార్ వెంకట వరప్రసాద్



అనంతగిరి : మండల కేంద్రము స్థానిక సచివాలయం లో ఆధార్ వికెవైసి కార్యక్రమం ప్రారంభం అయిందని ఇక్కడ వారం రోజులు వరకు ఈ కార్యక్రమం జరుగుతుంది తదుపరి వేరే పంచాయతీకి మారు తుంది ఇలా 24 పంచాయతీల్లో ఈ కార్యక్రమం జరుగుతుందని అనంతగిరి తహసీల్దార్ వెంకట వరప్రసాద్ తెలిపారు.

## కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు
# స్వాగతం పలికిన పోర్ట్ చైర్మన్



విశాఖపట్నం : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ కు విచ్చేశారు. శ్రీకాకుళం పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి విశాఖ పట్నం పోర్ట్ గెస్ట్ హౌస్ లో బస చేశారు. పోర్ట్ గెస్ట్ హౌస్ వద్ద నిర్మలా సీతారామన్ కు పోర్ట్ చైర్మన్ కే. రామమోహనరావు, పుష్ప గుచ్ఛం అందించి సాదరంగా ఆహ్వానించారు. పోర్ట్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను చైర్మన్ రామమోహనరావు మంత్రికి వివరించారు. పోర్ట్ లో జరుగుతున్న ఎగుమతులు దిగుమతులు కార్యకలాపాల పట్ల మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు.

## జక్కంపూడికి సీఎం వైఎస్ జగన్ నివాళి



అమరావతి: దివంగత నేత, మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహన్‌రావు జయంతి సందర్భంగా శుక్రవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాళులు అర్పించారు. తాడేపల్లిలోని తన నివాసంలో జక్కంపూడి చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులర్పించారు. సీఎంతోపాటు.. రవాణా, సమాచార శాఖ మంత్రి పేర్ని నాని, వ్యవసాయశాఖ మంత్రి కురసాల కన్నబాబు, బీసీ సంక్షేమశాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ, ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, జక్కంపూడి విజయలక్ష్మి, తదితరాలు కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించారు.

మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహన్‌రావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి నివాసంలో పూలు సమర్పించి నివాళులర్పించిన సీఎం శ్రీ వైయస్.జగన్.

# టీ10 క్రికెట్ పోటీలు ప్రారంభించిన నగర మేయర్



విశాఖపట్నం : ప్రభ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టీ10 క్రికెట్ లీగ్ పోటీలను జివిఎంసి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి శుక్రవారం ఆంధ్రా యూనివర్సిటీ లోని జిమ్నాజియం క్రీడా మైదానంలో ప్రారంభించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని, వారు ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాక్షించారు. ఈ టోర్నమెంట్లో జిల్లా వ్యాప్తంగా 32టీంలు పాల్గొన్నాయని తెలిపారు. అనంతరం మేయర్ బ్యాటింగు చేసి క్రీడాకారులలో ఉత్సాహాన్నినింపారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మళ్ల విజయ ప్రసాద్ మాట్లాడుతూ ఇటువంటి పోటీల వలన యువతలో ప్రతిభ వెలికి వస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు, యువతకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. విఎంఆర్డిఎ చైర్మన్ అక్కరమాని విజయనిర్మల మాట్లాడుతూ క్రీడా పోటీల నిర్వాహకులను అభినందించారు. ఇటువంటి పోటీలకు తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 43వ వార్డ్ కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ, ప్రభ క్రికెట్ అకాడమీ వ్యవస్థాపకులు తాటి ప్రభాకర్, గోదావరి రెడ్డి కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు పీవీవీ సూర్రెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్తి వీర రాఘవరెడ్డి, కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, ఓగిరెడ్డి వెంకటరెడ్డి, శివా రెడ్డి, నేనుసైతం ఫౌండేషన్ చైర్మన్ కె. శివప్రసాద్, ప్రభ క్రికెట్ అకాడమీ వ్యవస్థాపకులు తాటి ప్రభాకర్, ఆర్కే మీడియా హౌస్ ఎండి బి. రవికాంత్, శీలం సురేఖ తదితరులు పాల్గొన్నారు.



## విశాఖ శ్రీ శారదాపీఠంలో గురువుల ఆరాధన



పెందుర్తి : శ్రీ సచ్చిదానందేంద్ర సరస్వతీ స్వామి ఆరాధన మహోత్సవాలను విశాఖ శ్రీ శారదాపీఠం శాస్త్రోక్తంగా నిర్వహించింది. శుక్రవారం రిషికేష్ లోని పీఠం ఆశ్రమంలో నిర్వహించిన ఆరాధనకు పీఠాధిపతులు శ్రీ స్వరూపానందేంద్ర, శ్రీ స్వాత్మానందేంద్ర హాజరయ్యారు. గురువుల ఆరాధన సందర్భంగా పండితులను సత్కరించారు. శ్రీ సచ్చిదానంద సరస్వతీ స్వామి విశాఖ శ్రీ శారదాపీఠం గురు పరంపరలో అత్యంత ముఖ్యులని పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి తెలిపారు. ఆధ్యాత్మిక రంగంలో అపర శంకరులుగా ఆయనకు గుర్తింపు ఉందన్నారు. కర్నాటక రాష్ట్రం హొళె నర్సిపూర్ కేంద్రంగా ఆధ్యాత్మిక వికాసానికి విశేష కృషి చేసారని వివరించారు. శంకరుల అద్వైత తత్వం ప్రచారానికి ఆయన చేసిన సేవలు అద్వితీయమని చెప్పారు. 200కు పైగా ఆధ్యాత్మిక గ్రంధాలను రచించిన ఘనత శ్రీ సచ్చిదానందేంద్ర సరస్వతీ స్వామిదని తెలిపారు.

## కేంద్ర ఆర్ధిక మంత్రి నిర్మలా సీతారామన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపి నేత డా. కరణంరెడ్డి నరసింగరావు



గాజువాక: కేంద్ర ఆర్ధిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ రెండు రోజుల ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా శుక్రవారం విశాఖ విచ్చేశారు. వారికి బీజేపి రాష్ట్ర అద్యక్షులు సోము వీర్రాజు, ఎమ్మెల్సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వి.ఎన్ మాధవ్ నాయకత్వంలో విశాఖ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో బీజేపి రాష్ట్ర యువ మోర్చా అధ్యక్షులు సురేంద్ర మోహన్ ,స్తాయి నాయకులు జి.సి నాయుడు, గాజువాక నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావు, అనకాపల్లి పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు డా.సత్యనారాయణ, రాష్ట్ర ప్రొటో కాల్ కో-కన్వీనర్ బాలరాజేశ్వరరావు, జిల్లా ప్రదాన కార్యదర్శి పొలిమేర శ్రీను జిల్లా ఉపాధ్యక్షురాలు వర్రి లలిత ఒ.బి.సి మోర్చా జిల్లా ప్రదాన కార్యదర్శి బొండా.యల్లాజీ రావు ,జిల్లా కార్యవర్గ సభ్యులు వెన్నా శ్రీరామమూర్తి ,78వ వార్డు అధ్యక్షులు నాగేశ్వరరావు ,85వ వార్డు అధ్యక్షులు సత్తిబాబు, బీజేపి సీనియర్ నాయకురాలు బొండా శ్రీదేవి తదితరులు ఉన్నారు.

## పాఠశాలల రూపురేఖలు మారుస్తున్నాం : పేర్నినాని

అమరావతి: నాడు- నేడు కార్యక్రమం కింద పాఠశాలల రూపురేఖలు మారుస్తున్నామని ఏపీ మంత్రి పేర్ని నాని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 34 వేలకు పైగా పాఠశాలల్లో వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర మంత్రివర్గ భేటీ వివరాలను మంత్రి నాని మీడియాకు వివరించారు. తొలివిడతగా 15 వేలకుపైగా పాఠశాలలను అభివృద్ధి చేశామని, బడుల్లో దశల వారీ పనులకు రూ.21 వేల కోట్లు చెల్లించేందుకు కేబినెట్ అంగీకారం తెలిపిందని అన్నారు. 34 వేల బడుల్లో 1 నుంచి 5వ తరగతి వరకు విద్యాబోధన జరుగుతోందన్నారు. నాణ్యమైన విద్యా బోధనపై ప్రభుత్వం సర్వే నిర్వహించిందని, చాలా ప్రాథమిక పాఠశాలల్లో ఇప్పటి వరకు ఒకరిద్దరు ఉపాధ్యాయులే బోధిస్తున్నారని చెప్పారు. అందరికీ ఒకే టీచర్ ఉండటం వల్ల పిల్లలకు నాణ్యమైన విద్య అందడం లేదన్నారు. ప్రాథమిక దశలోనే మంచి చదువు అందేలా విప్లవాత్మక చర్యలు చేపట్టామని, తెలుగు, ఆంగ్లంలో ఒకేసారి బోధన జరిగేలా చర్యలు చేపట్టిన ఏకైక రాష్ట్రం ఏపీ అని మంత్రి వివరించారు.



విజయవాడ సెక్రటేరియట్ లో అక్షయపాత్ర వారి ఆధ్వర్యంలో సెక్రటేరియట్ కార్మికులకు నిత్యావసర సరుకులు విద్యా శాఖ మంత్రి ఆదిమూలం సురేష్ తో కలసి రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమాభివృద్ధి మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అందించారు.

# గీతంతో సోలార్ యాక్టివ్ ఫార్మా ఎంఓయు



సాగర్‌నగర్ : దేశ వ్యాప్తంగా ఐదు ఔషధ ఉత్పత్తి కేంద్రాలు గల సోలార్ యాక్టివ్ ఫార్మా సైన్సెస్ లిమిటెడ్ ఔషధ పరిశ్రమ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంతో శుక్రవారం అవగాహన ఒప్పొందాన్ని కుదుర్చుకుంది. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ సమక్షంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ సోలార్ యాక్టివ్ ఫార్మా సైన్సెస్ లిమిటెడ్ మానవ వనరుల విభాగం సీనియర్ ఉపాధ్యక్షుడు డాక్టర్ పి.సత్యనారాయణ్ అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. గీతం ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జయశంకర్ వారియర్, గీతం సైన్స్ కోర్సుల డీన్ ప్రొఫెసర్ ఎ.సుబ్రహ్మణ్యం, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొపెసర్ ఎమ్.శరత్ చంద్రబాబు, రసాయన శాస్త్ర విభాగం అధిపతి ప్రొఫెసర్ జి.వి.ఆర్.శర్మ, సోలార్ యాక్టివ్ ఫార్మా సైన్సెస్ సీనియర్ ఉపాధ్యక్షుడు (ఆపరేషన్స్) మోహన్ ముత్తునారాయణ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మూట్లాడుతూ పరిశ్రమలకు, విద్యాలయాలకు మద్య మేధోపరమైన సహకారం అవసరమని తద్వారా భోధన, పరిశోధనలలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చునన్నారు.

ఔషధ పరిశ్రమల అవసరాలకు తగిన విధంగా కోర్సులను రూపొందించడంలలో గీతం అధ్యాపకులు తగిన నైపుణ్యాలను కలిగి ఉన్నారని తెలిపారు. ఇప్పటికే విశాఖలోని పలు ఔషధ పరిశ్రమలకు తమ సహకారం అందించామని వైస్ ఛాన్సలర్ పేర్కొన్నారు.

సోలార్ యాక్టివ్ ఫార్మా సైన్సెస్ లిమిటెడ్ సీనియర్ ఉపాధ్యక్షుడు (ఆపరేషన్స్) మోహన్ ముత్తునారాయణ్ మాట్లాడుతూ దేశంలో పాండిచ్చేరి, కడలూర్, మంగళూరు, అంబర్‌నాద్ విశాఖలో స్థానక అచ్యుతాపురంలోని ప్రత్యేక ఆర్థిక మండలి (ఎస్ఇజెడ్) లో తాము గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టును 2018 సంవత్సరంలో ప్రారంభించామని తెలిపారు. సామాజిక బాధ్యతలో భాగంగా స్థానిక మానవ వనరులకు శిక్షణ ఇవ్వదలిచామన్నారు. సంస్థ మానవ వనరుల విభాగం సీనియర్ ఉపాధ్యక్షుడు డాక్టర్ పి.సత్యనారాయణ్ మాట్లాడుతూ ఎంఓయులో భాగంగా బిఎస్సీ కెమిస్ట్రీ (ఆనర్స్) కోర్సులో 2021-22 విద్యాసంవత్సరం నుంచి మూడేళ్ళ పాటు ఎంపిక చేసిన యువతకు గీతంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. గీతం సైన్స్ కోర్సుల డీన్ ప్రొఫెసర్ ఎ.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్‌లు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల పట్ల సచివాలయ సిబ్బంది పూర్తి అవగాహనతో ఉండాలి

### 45 సం॥దాటిన వారికి వ్యాక్సినేషన్ తప్పని సరి - జాయింట్ కలెక్టర్ పి.అరుణ్ బాబు

విశాఖపట్నం : ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. అరుణ్ బాబు సచివాలయ ఉద్యోగులను ఆదేశించారు. శుక్రవారం పాత వెంకోజిపాలెం, రజక వీధి-1, దుర్గానగర్-1 సచివాలయాలను జాయింట్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయంలో పని చేస్తున్న సిబ్బంది సంక్షేమ పథకాలను పూర్తిగా తెలుసుకొని లబ్దిదారులకు వివరించే విదంగా ఉండాలన్నారు. బయో మెట్రిక్ సమయ వేళలను పాటించాలన్నారు. సిబ్బంది డ్రస్ కోడ్ నిబందనలను పాటించాల న్నారు. స్పందనలో వచ్చిన ధరఖాస్తులను సంబందిత కార్యాలయాలకు నిర్ణీత సమయంలో చేరే విదంగా చూడాలన్నారు. ప్రతి ఒక్కరు కోవిడ్ నిబంధనలను పాటించేలా చర్యలు చేపడుతూ సామాజిక దూరాన్ని పాటించాలన్నారు. రిజిష్టర్లను సక్రమంగా అమలు పర్చాలన్నారు.



అర్బన్ హెల్త్ క్లినిక్ లను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ జాయింట్ కలెక్టర్ పి. అరుణ్ బాబు చేపట్టిన ఆకస్మిక తనిఖీలో భాగంగా రజక వీధి, పాత వెంకోజిపాలెం, దుర్గానగర్ లకు సంబందించి అర్బన్ హెల్త్ క్లినిక్ల ను ఆకస్మిక తనిఖీలు చేసి వ్యాక్సినేషన్ విదానాన్ని పరిశీలించారు. వైద్య సిబ్బంది కోవిడ్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. 45 సంవత్సరం లు దాటిన ప్రతి ఒక్కరూ వ్యాక్సినేషన్ వేసుకొనే విదంగాను అదే విదంగా ఒక డోసు వేసుకున్నవాళ్లు రెండవ డోసు వేసుకొనే విదంగా చర్యలు చేపట్టాలన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com